## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:227 | శనివారం మార్చి 14, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# చేతిచమురు వదలకుండా ప్రపంచ దేశాల చర్యలు



- జపాన్: తన వద్ద ఉన్న 245 రోజుల నిల్వల నుంచి 80 మిలియన్ బ్యారెళ్ల (సుమారు 45 రోజులకు సరిపడా) చమురును మార్కెట్లోకి విడుదల చేసింది.
- దక్షిణ కొరియా: గత 30 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా చమురు ధరలపై పరిమితి (ప్రాతీఅప్షవ ఝుజూ) విధించింది. సాధారణ పెట్రోల్ ధరను 1.17 డాలర్లుగా నిర్ణయించింది.
- భారత్: లి ఇంధనం నల్లబజారుకు తరలకుండా నిత్యావసర సరకుల చట్టాన్ని అమలు చేస్తోంది.
- రాష్ట్రాలకు అదనంగా 48 వేల కిలోలీటర్ల కిరోసిన్‌ను కేటాయించింది.

# ఎల్పీజీ ట్యాంకర్లను హార్మూజ్ దాటించేందుకు..



- ఇరాన్‌తో చర్చలు: హార్మూజ్ జలసంధి వద్ద నిలిచిపోయిన 8 ఎల్పీజీ ట్యాంకర్లను సురక్షితంగా దాటించేందుకు భారత్ ఇరాన్ అధికారులతో సంప్రదింపులు జరుపుతోంది. ఇందుకు ఇరాన్ సానుకూలంగా స్పందించడం ఊరటనిచ్చే అంశం.
- చమురు నౌకల రాక: ఇప్పటికే యుద్ధ ప్రాతిపదికన రెండు చమురు నౌకలు బయటపడ్డాయి. ఒకటి భారత్‌కు చేరుకోగా, మరొకటి రెండు రోజుల్లో రానుంది. వీటి ద్వారా 3


## తిరుపతి నగర శివారులో భారీగా గ్యాస్ అక్రమ నిల్వలు



తిరుపతి: గ్యాస్ కొరత కలవరపెడుతున్న వేళ.. ఏపీలోని తిరుపతి నగర శివారులో భారీగా గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వలు బయటపడ్డాయి. పేజి 2లో ▶

# రూ.119 కోట్లతో

## తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి ఏపీ క్యాబినెట్ ఆమోదం



అమరావతి: సచివాలయం, హెచ్ఓడీ టవర్ల నిర్మాణాలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనుల కోసం రూ.2,316 కోట్లకు పరిపాలనా అనుమతులిచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఏపీ క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

- మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనుల కోసం రూ. 2,316 కోట్లకు పరిపాలనా అనుమతులు మంజూరు.
- అమరావతిలో రూ. 119 కోట్లతో ప్రతిష్టాత్మకమైన సాంస్కృతిక కేంద్రం నిర్మాణానికి ఆమోదం.
- రాజధానిలో వివిధ సంస్థలకు భూమి కేటాయిస్తూ మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్.
- 3,500 సూక్ష్మ పరిశ్రమలకు రూ. 300 కోట్ల ఆర్థిక వెసులుబాటు కల్పించడం ద్వారా సుమారు 17 వేల మందికి ఉపాధి కల్పించాలని నిర్ణయం.
- 300 మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టులను రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ లుగా అప్‌గ్రేడ్

# తృణమూల్ నేతలకు

## అపాయింట్‌మెంట్ ఇవ్వని రాష్ట్రపతి

- అపాయింట్‌మెంట్ కోరిన కారణం: పశ్చిమ బెంగాల్‌లోని ఆదివాసీలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించేందుకు 12 మంది సభ్యులతో కూడిన టీఎంసీ బృందం రాష్ట్రపతిని కలవాలనుకుంది.
- ప్రోటోకాల్ ఉల్లంఘన: ఇటీవల రాష్ట్రపతి పశ్చిమ బెంగాల్ పర్యటనకు వెళ్లినప్పుడు తీవ్రమైన ప్రోటోకాల్ వివాదం తలెత్తింది. సిలిగుడిలో జరిగిన 9వ అంతర్జాతీయ సంతాల్ సదస్సుకు ముఖ్య అతిథిగా వెళ్లిన ఆమెకు, రాష్ట్ర ప్రభుత్వం



## కామాఖ్య - చర్లపల్లి 'అమృత్ భారత్' ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం



హైదరాబాద్: అస్సాం, రెండు తెలుగు రాష్ట్రాలను అనుసంధానించే అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ అస్సాంలో ప్రారంభించారు. పేజి 2లో ▶

## తెలంగాణ ఆర్టీసీ జేఏసీ నేతల సమ్మె నోటీసులు




హైదరాబాద్: తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ చేపట్టాలని ఆర్టీసీ జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. 2021 వేతన సవరణ 30శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని కోరారు. ఈ మేరకు ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసులిచ్చారు. "మహాలక్ష్మి పథకం కింద ప్రతినెలా రూ.350 కోట్లు కోత లేకుండా ఇవ్వాలి. పాత బకాయిలు రూ.2,500 కోట్లు వెంటనే విడుదల చేయాలి. ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి. అన్ని కేటగిరీల్లో పనిచేసే ఉద్యోగులపై అధిక పనిభారం తగ్గించాలి." అని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు.

# నెక్స్ట్ జెన్ టెక్నాలజీతో అమరావతి బిట్స్



అమరావతి: ఏపీ రాజధాని అమరావతిలో బిట్స్ పిలానీ నిర్మాణ ప్లాన్లను మంత్రి నారా లోకేశ్ పరిశీలించారు. బిట్స్ పిలానీ ప్రతినిధులు లోకేశ్‌ను కలిసి ప్లాన్లు చూపించారు. క్యాంపస్‌లో ఏఐ, డేటా సైన్స్, రోబోటిక్స్, కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ కోర్సులు ఉంటాయని ప్రతినిధులు వివరించారు. రెండు దశల్లో 7 వేల మందికి అవకాశం కల్పించేలా నిర్మాణాలు ఉంటాయన్నారు. క్యాంపస్‌పై ఐదేళ్లలో రూ.1000 కోట్లు పెట్టుబడి పెడతామని ప్రతినిధులు మంత్రికి తెలిపారు."నెక్స్ట్ జెన్ టెక్నాలజీలతో క్యాంపస్ నిర్మిస్తున్నాం. గ్రీన్ బిల్డింగ్, రెన్యువబుల్ ఎనర్జీ విధానాలు పాటిస్తున్నాం. ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అమరావతి బిట్స్.. దేశంలోనే మొదటి ఏఐ క్యాంపస్ కానుంది. వ్యవసాయం, వాతావరణం, ఆరోగ్యం సంరక్షణ కోర్సులు ఉంటాయి" అని బిట్స్ ప్రతినిధులు లోకేశ్‌కు వివరించారు. సాధ్యమైనంత త్వరగా క్యాంపస్ ప్రారంభించేలా చూడాలని లోకేశ్ సూచించారు.

# హెచ్‌జే దొర మృతి

## పట్ల తెలుగు రాష్ట్రాల సీఎంల దిగ్భ్రాంతి



అమరావతి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్‌జే దొర మృతి పట్ల తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పోలీసుశాఖకు బ్రాండ్ క్రియేట్ చేయడంలో హెచ్‌జే దొర కీలక పాత్ర పోషించారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. నక్సల్స్ సమస్య పరిష్కరించడంలో సమర్థంగా వ్యవహించారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా, డీజీపీగా హెచ్‌జే దొర సేవలను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. పోలీసు శాఖలో పలు సంస్కరణలు తీసుకురావడంలో, పోలీసు శాఖను ప్రజలకు చేరువ చేయడంలో ఆయన ఎంతో కృషి చేశారన్నారు.

## రాజ్యాంగాన్ని రక్షించడమంటే ఇదేనా..? రాహుల్‌గాంధీకి హరీశ్‌రావు లేఖ



హైదరాబాద్: పార్టీ ఫిరాయింపుల విషయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వైఖరిపై మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. ఈ అంశంపై రాహుల్‌గాంధీకి లేఖ రాశారు. "ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడతామని మేనిఫెస్టోలో చెప్పారు. రాహుల్‌గాంధీ రాజ్యాంగం చేతబట్టి దేశవ్యాప్తంగా నీతి సూత్రాలు చెప్పారు. కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో మరోలా వ్యవహరిస్తున్నారు. రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ రక్షించడమంటే ఇదేనా..? ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని అవకాశవాదం కోసం వాడుకుంటున్నారు" అని లేఖలో హరీశ్‌రావు

## తెలంగాణలో శాంతిభద్రతలు

# దిగజారాయి: కేటీఆర్



- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బినామీ కంపెనీ అయిన కేఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రాటెక్‌కు నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టులు కట్టబెడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు.
- సదరు కంపెనీపై నమోదైన కేసుల విచారణలో సాక్ష్యాలను ప్రభుత్వం కావాలనే మాయం చేస్తోందని, కోర్టులో సాక్ష్యాలు పోయాయని చెప్పడం దారుణమని ఆయన పేర్కొన్నారు.

2లో..

## మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ గారి మాతృమూర్తి మంగమ్మగారి దశదినకర్మ కార్యక్రమం లో పాల్గొన్నారు



**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ మార్చ్ 13**
మాజీ మార్కెట్ చైర్మన్ సింగం విజయ్ గౌడ్ మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం లో మాజీ ఎంపిటిసి మల్లేష్ డొక్క లింగం తాండ్ర తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




**వెల్దండ,మార్చి,14(జనసముద్రం న్యూస్)**
వెల్దండ మండల కేంద్రంలోని అక్షర కాన్సెప్ట్ ప్రైవేట్ పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. అక్షర కాన్సెప్ట్ పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చక్కటి విద్యను బోధించి ఉపాధ్యాయులు ఏ విధంగా విద్యను బోధిస్తారో ఆ విధంగా బోధించి విద్యార్థులకు ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని విద్యార్థులు తెలియజేశారు. సమాజాన్ని సక్రమమైన దారిలో ఉండాలంటే దానికి కారణం ఉపాధ్యాయులే ఒక టీచర్ ని, డాక్టర్, ఇంజనీయార్లను తయారు చేయాలంటే అది ఒక ఉపాధ్యాయుని వల్లే అవుతుందని సందర్భంగా తెలియజేశారు. స్వపరిపాలన దినోత్సవం భాగంగా కలెక్టర్ గా జ్ఞానేశ్వర్, డీఈవో అద్రిత్ గౌడ్, ఎంఈఓ పింకీ, ప్రిన్సిపాల్ వైష్ణవిగా నిర్వహించారు. స్వపరిపాలన దినోత్సవం భాగంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా మోక్షిత, దీక్షిత వరుణ్ తేజ్ లు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై మెరుపు దాడి



**సముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 13**
ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలిసి ఒక గుడిసె లో జూదం ఆడుతున్నారని సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ సిబ్బంది యస్.ఐ తన సిబ్బందితో కలిసి దాడి చేయగా నలుగురు వ్యక్తులు జూదమాడుతూ కనిపించగా వారిని పట్టుకుని వారి వద్ద నుండి 04 మొబైల్ ఫోన్స్ 02 మోటర్ సైకిల్స్,ప్లేయింగ్ కార్డ్స్ 8,100/- రూపాయల నగదు సీజు చేసి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి వారిపై కేసు నమోదు చేసి ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి హెచ్చరించారు

## బాల్ రెడ్డి ఫీలింగ్ స్టేషన్ ప్రారంభోత్సవం



**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
బీబీనగర్ మండల పరిధిలోని నెమరగోముల గ్రామంలో బాల్ రెడ్డి ఫీలింగ్ స్టేషన్ ప్రారంభించిన మెట్టు బ్రదర్స్ బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,ఉమ్మడి నల్లగొండ జిల్లా క్రషర్స్ అండ్ స్టోన్స్ అసోసియేషన్ అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంకూరి కృష్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలకుర జంగయ్య గౌడ్,ఉపసర్పంచ్ పాలకూర సాయి గౌడ్, వార్డు సభ్యులు పొగాకు కృష్ణ,కడారి దయానంద్, కొలిచెలిమే యాదయ్య దేవరకొండ రాములు,గడ్డం రమేష్, బండారి శ్రీనివాస్,బండారు శశికాంత్ గౌడ్, వంగూరి జంగయ్య యాదవ్,వంగూరి శివకుమార్ యాదవ్,కొలిచిమే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.119 కోట్లతో

### తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి ఏపీ క్యాబినెట్ ఆమోదం

మొదటిపేజీ తరువాయి
అమరావతి అభివృద్ధి, ఉపాధి సృష్టి, జలవనరులు, వ్యవసాయం, పరిశ్రమలు, పర్యాటకం, విద్యుత్ అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఆర్డీఏ నిర్ణయాలకు రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.

**క్యాబినెట్ నిర్ణయాలు**
రూ.119 కోట్ల వ్యయంతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి ఆమోదం
రాజధాని అమరావతిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం ప్రతిపాదనలకు ఆమోదం
300 మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టులను రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులుగా అప్‌గ్రేడ్ ప్రతిపాదనకు ఆమోదం
చిన్న పరిశ్రమలకు ఊతమిస్తూ దాదాపు 17వేలమందికి ఉపాధి లభించేలా చర్యలు
3,500 సూక్ష్మ పరిశ్రమలకు రూ.300 కోట్లు ఆర్థిక వనరులు కల్పించే ప్రతిపాదనలకు ఆమోదం
ఎఫ్ఆర్ఏ పట్టాదారులకు రాయితీలు కల్పించే ప్రతిపాదనలకు ఆమోదం
మిషన్ శక్తి కింద ' సఖీ నివాస్' పేరుతో పనిచేసే మహిళల కోసం క్రెచ్ సౌకర్యాలతో హాస్టళ్లు
తిరుపతి, విజయవాడ, విశాఖ అప్పీల్ కార్యాలయాల పరిధిపై నిర్ణయం
ఏపీ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ చట్ట గెజిట్‌కు ఆమోదం
పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ ఆర్డర్‌లో పోలవరం, మార్కాపురం జిల్లాలు చేర్చే ప్రతిపాదనలను కేంద్రానికి పంపే అజెండాకు అమోదం
పోలవరం ప్రాజెక్ట్ హెడ్ వర్క్స్‌లో అదనపు గ్రానైట్ కొనుగోలు, లైనింగ్ పనులకు రూ.23.47 కోట్లు కేటాయింపు
పోలవరం ప్యాకేజ్-64 పనులకు రూ.24.51 కోట్లు మంజూరుకు అనుమతి
ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్‌లో అత్యవసర మరమ్మతు పనులకు నిధుల మంజూరు
క్యాబినెట్‌లో అజెండా అంశాలు ముగిసిన తర్వాత వివిధ అంశాలపై సీఎం చర్చించారు. గ్యాస్ కొరత రాకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. కొందరు గ్యాస్‌కు బదులుగా ఎలక్ట్రిక్ స్టవ్‌లు వాడుతున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఎలక్ట్రిక్ స్టవ్‌లతో విద్యుత్ డిమాండ్ పెరగడంతో పరిస్థితి పర్యవేక్షించాలని సీఎం సూచించారు. ఏప్రిల్ 2న శాఖల పనితీరుపై నివేదికలు ఇస్తానని, వాటి ఆధారంగా సమీక్ష చేసుకొని పురోగతి సాధించాలని సూచించారు. ఏప్రిల్ 2 నుంచి 90 రోజులపాటు జలధార కార్యక్రమం చేపట్టాలన్నారు. కాలువలు, డ్రెయిన్లు శుభ్రం చేయించి భూగర్భ జలాలను పెంచాలన్నారు. మే 15 నాటికి సాగునీరు విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. చివరి ఎకరానికి కూడా నీరిచ్చేలా జలధార కార్యక్రమం జరగాలని సీఎం ఆదేశించారు.

## కామాఖ్య - చర్లపల్లి 'అమృత్ భారత్' ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి
అస్సాంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కామాఖ్య, చర్లపల్లి మధ్య స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లతో ఈ రైలు సేవలు అందించనుంది. దీంతో ఈశాన్య ప్రాంతాల వైపు వెళ్లే ప్రయాణికులకు తక్కువ ఛార్జీలతో సౌకర్యవంతమైన ప్రయాణం సాధ్యమవుతుంది. ఈ రైలు మార్గమధ్యంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని శ్రీకాకుళం రోడ్, విజయనగరం జంక్షన్, పెందుర్తి, దువ్వాడ, సామర్లకోట జంక్షన్, రాజమహేంద్రవరం, తణుకు, భీమవరం టౌన్, గుడివాడ, విజయవాడ, గుంటూరు, నల్గొండ స్టేషన్లలో ఆగుతుంది.

## తెలంగాణలో శాంతిభద్రతలు దిగజారాయి: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: తెలంగాణలో శాంతి భద్రతలు దిగజారాయని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. ఈ మేరకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు ఆయన లేఖ రాశారు. సీఎం రేవంత్‌రెడ్డి బినామీ వ్యాపారాలు చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. లేఖ ప్రతులను కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, అర్జున్‌రామ్ మేఘవాల్‌కు కూడా పంపారు. రేవంత్‌రెడ్డి బినామీ కంపెనీ కేఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రాటెక్‌పై కేసులను ప్రభుత్వం తారుమారు చేసిందన్నారు.
" కేఎల్ఎస్ఆర్ సంస్థపై కేసులు నమోదు కాగా.. విచారణ వేళ సీఎం ఆదేశాలతో ప్రభుత్వం సాక్ష్యాధారాలను తారుమారు చేసింది. సాక్ష్యాలు పోయాయని కోర్టులో చెప్పడం దారుణం. అధికారులపై సీఎం ఒత్తిడి తెచ్చి సాక్ష్యాలను మాయం చేయించారు. రాష్ట్రంలో విచారణ సంస్థలు, పోలీసుల్ని నమ్మే పరిస్థితి లేదు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి. పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోయింది. కేఎల్ఎస్ఆర్ కంపెనీ దివాలా తీసినా రేవంత్‌రెడ్డి కాంట్రాక్టులు కేటాయిస్తున్నారు. ఆ సంస్థపై విచారణను అడ్డుకున్నారు. ఈ కంపెనీపై కేసుల విచారణ నిష్పాక్షికంగా జరిగేలా చూడాలి. కేంద్ర ఏజెన్సీలు విచారణ చేయాలని సుప్రీంకోర్టు సూచించినా రాష్ట్రం పట్టించుకోవట్లేదు. కేఎల్ఎస్ఆర్‌పై కేంద్ర ఏజెన్సీలతో సమగ్ర దర్యాప్తు చేయించాలి" అని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు.

## నీటి భద్రత బాధ్యత సాగునీటి సంఘాలదే: సీఎం చంద్రబాబు

గన్నవరం: రాష్ట్రాభివృద్ధిలో రైతులది కీలక పాత్ర అని సీఎం చంద్రబాబు అన్నారు. వ్యవసాయంలో ఆధునిక టెక్నాలజీ వాడేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. సాగు పద్ధతుల్లో ఆధునికీకరణ తెస్తున్నామని చెప్పారు. కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలో పర్యటించిన సీఎం చంద్రబాబు.. 'అన్నదాత సుఖీభవ' నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను కూడా రైతుబిడ్డనేనని, వారి కష్టాలు తనకు తెలుసని అన్నారు."రైతుల కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. పంటలకు సమయానికి సాగునీరు అందిస్తున్నాం. పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని కృష్ణా జలాలతో కలిపాం. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని ఆ రోజు చెప్పాం. మీరు అండగా నిలిచారు. ఈ 20 నెలల్లో ఒక్కో అడుగు ముందుకేశాం.. సమస్యలు పరిష్కరిస్తున్నాం. అనేక సమస్యలున్నా రైతుల కోసం అనేక పనులు చేశాం. ధాన్యం సేకరించాక 24 గంటల్లో మీ ఖాతాల్లో నగదు జమ చేశాం. రైతు ఇబ్బంది పడకూడదనే అనేక రకాలుగా ఆదుకుంటున్నాం. ఇప్పుడు ఒక్కో రైతుకు రూ.6 వేలు ఇస్తున్నాం. రైతుల ఖాతాల్లో ఏటా రూ.20వేలు జమ చేస్తున్నాం. కేంద్రం రూ.6వేలు ఇస్తే.. రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు ఇస్తోంది.ఆక్వా కల్చర్ రైతులకు రాయితీ కింద రూ.810 కోట్లు ఇచ్చాం. రైతులకు వ్యవసాయ పనిముట్లు ఇచ్చాం. డిజిటల్ క్రాప్ సర్వే చేయిస్తున్నాం. చెరువులు బాగు చేసి.. నీరు నింపేలా చర్యలు తీసుకున్నాం. ఖరీఫ్, రబీకి వాడుకున్నా ఇంకా చెరువుల్లో నీళున్నాయి. మేం చేపట్టిన చర్యలతో భూగర్భజలాలు పెరిగాయి. కాలువల్లో పూడిక తీయాలని, డ్రెయిన్లు బాగు చేయాలని ఆదేశించాం. నీటి భద్రత ఇచ్చే బాధ్యత సాగునీటి సంఘాలదే. భూగర్భ జలాలు పెంచాలి. చివరి భూములకూ నీళ్లు ఇవ్వాలి. గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేస్తాం. కృష్ణా డెల్టా మొత్తం సస్యశ్యామలం చేస్తాం. రైతుల ఇళ్ల వద్దకు వెళ్తాం.. పంటలపై అవగాహన కల్పిస్తాం. డిమాండ్ ఆధారిత పంటలు వేసేలా రైతులను ప్రోత్సహిస్తాం. వ్యవసాయ అధారిత పరిశ్రమలు మరిన్ని రావాలి. గన్నవరం విమానాశ్రయం నుంచి విదేశాలకు ఎగుమతులు పెరగాలి. ఎక్కడికక్కడ ఫుడ్ ప్రాసెసింగ్ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నాం" అని చంద్రబాబు అన్నారు.

## చేతిచమురు వదలకుండా ప్రపంచ దేశాల చర్యలు

మొదటిపేజీ తరువాయి
ఇరాన్ యుద్ధం తీవ్రం కావడంతో 20శాతం ప్రపంచ చమురు రవాణాకు మార్గమైన హర్మూజ్ జలసంధి మూసుకుపోయింది. ఈ మార్గంలో నుంచి నౌకలు ప్రయాణించడమంటే మృత్యువును వెతుక్కొంటూ వెళ్లినట్లే. ఏ క్షణాన ఏ ముప్పు వచ్చి నౌకలపై పడుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. మరోవైపు చమురు ధరలను అదుపు చేయడానికి అమెరికా ఇప్పటికే 172 మిలియన్ బ్యారెళ్ల చమురును విడుదల చేస్తామని ప్రకటించడంతో పాటు అంతర్జాతీయ ఇంధన సంస్థ ఐఈఏతో కలిసి దీనిని 400 మిలియన్ బ్యారెళ్ల వరకు తీసుకెళతామని పేర్కొంది. అయినా, చమురు ధరలు అదుపుకాకపోవడంతో ప్రపంచంలోని వివిధ దేశాలు ఇంధన సంక్షోభం నుంచి బయటపడేందుకు చర్యలు తీసుకొంటున్నాయి.
ఇన్నాళ్లు రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేయొద్దని ప్రపంచ దేశాలను బెదిరించిన అమెరికా ఇప్పుడు వెనక్కి తగ్గింది. కొంత చమురును రష్యా నుంచి కొనుగోలు చేసేలా నిబంధనలను సడలించింది.
ఆస్ట్రేలియా తన రిజర్వుల నుంచి 762 మిలియన్ లీటర్ల పెట్రోల్, డీజిల్‌ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. దీంతో గ్రామీణప్రాంతాల్లో చమురు కొరత అదుపులోకి వస్తుందని అంచనా వేస్తోంది. ఇంధన నాణ్యత ప్రమాణాలను కూడా సడలించడంతో అధిక సల్ఫర్ ఉండే అన్ లెడెడ్ పెట్రోల్ విక్రయాలకు కూడా అవకాశం కల్పించింది.
జపాన్ తన రిజర్వుల నుంచి 80 మిలియన్ బ్యారెళ్ల చమురును విడదల చేసింది. తన వద్ద ఉన్న 245 రోజులకు సరిపడా నిల్వల్లో ఇది 45 రోజుల మొత్తానికి సమానం.
దక్షిణ కొరియా చమురు ధరపై పరిమితిని విధించింది. ఈ రకంగా చేయడం గత 30 ఏళ్లలో ఇదే తొలిసారి. సాధారణ పెట్రోల్ ధర 1.17 డాలర్లుగా నిర్ణయించింది.
భారత్‌లో ఇప్పటికే పెట్రోల్, డీజిల్, గ్యాస్ నల్లబజారుకు వెళ్లకుండా నిత్యావసర సరకుల చట్టాన్ని ప్రయోగించింది. వంట ఇంధనం కోసం రెగ్యులర్ కోటా కింద విడుదల చేసే కిరోసిన్‌కు అదనంగా మరో 48 వేల కిలోలీటర్లను రాష్ట్రాలకు కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. ఆతిథ్య, రెస్టారంట్ రంగాల్లో బయోమాస్, బొగ్గు తదితర ప్రత్యామ్నాయ ఇంధనాలను వినియోగించుకొనేందుకు నెల రోజులు పాటు అనుమతులు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది.
ఏసీల వినియోగం తగ్గించాలని, లైట్లను త్వరగా ఆఫ్ చేయాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం ప్రజలకు సూచించింది. అంతేకాదు ప్రయాణాలను వీలైనంత తగ్గించుకోవాలని పేర్కొంది.
పాకిస్థాన్ పాఠశాలలను మూసివేయడం, వర్క్‌ఫ్రమ్ హోమ్‌కు అనుమతులు ఇవ్వడం వంటి చర్యలు తీసుకొంది.

## ఎల్పీజీ ట్యాంకర్లను హర్మూజ్ దాటించేందుకు..

మొదటిపేజీ తరువాయి
దేశంలో వంటగ్యాస్ కొరతపై ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రం చర్యలు చేపట్టింది. ఇప్పటికే బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు ప్రయత్నిస్తుండగా.. వంటగ్యాస్ లభ్యతను పెంచేందుకు భారత్‌కు రావాల్సిన ఎల్పీజీ ట్యాంకర్ల కోసం ఇరాన్‌తో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ జాతీయమీడియా కథనాలు వెల్లడించాయి.భారత్‌కు పయనమైన 8 ఎల్పీజీ ట్యాంకర్లు ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రస్తుతం హర్మూజ్ జలసంధి వద్ద నిలిచిపోయాయి. వీటిని సురక్షితంగా జలసంధిని దాటించేందుకు భారత ప్రభుత్వం ఇరాన్ తో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ఇందుకు ఇరాన్ అధికారులు సానుకూలంగానే స్పందిస్తున్నారని, త్వరలోనే ఆ ట్యాంకర్లు హర్మూజ్‌ను దాటే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

**ఎల్పీజీ బ్లాక్‌లో అమ్మేవారిని వదిలిపెట్టకండి**
మరోవైపు, ఇప్పటికే పశ్చిమాసియా యుద్ధ జ్వాలల నుంచి రెండు చమురు నౌకలు చాకచక్యంగా బయటపడ్డాయి. ఇందులో ఒకటి బుధవారం భారత్‌కు చేరుకోగా.. మరొకటి రెండ్రోజుల్లో రానుంది. ఈ రెండింటి ద్వారా 3 మిలియన్ బ్యారెళ్ల చమురు అందుబాటులోకి రానుంది.

**కేరళలో 40శాతం హోటళ్లు బంద్**
ఇదిలాఉండగా.. దేశంలో వంటగ్యాస్ కొరత ఆందోళనలు రోజురోజుకీ తీవ్రమవుతున్నాయి. ఇప్పటికే పలు నగరాల్లో వాణిజ్య సిలిండర్లు (ఞా+ జఎశ్రీఱఅఎవతీం) దొరకట్లేదు. దీంతో హోటళ్లు, రెస్టారంట్లు, హాస్టళ్ల నిర్వహణకు ఇబ్బందులు తలెత్తాయి. ఇప్పటికే కొన్ని హోటళ్లు మూతపడ్డాయి. కేరళలో శుక్రవారం నాటికి 40శాతం రెస్టారంట్లు పనిచేయడం లేదు. ప్రత్యామ్నాయ కుకింగ్‌కు అవకాశం లేకపోవడంతో తాము వ్యాపారం నిలిపివేస్తున్నామని ఆయా రెస్టారంట్ల యాజమాన్యాలు ఆవేదన వ్యక్తంచేస్తున్నాయి. దేశంలో ఇంధన కొరత లేదని కేంద్రం ప్రకటించినప్పటికీ.. కొన్ని గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాలు, పెట్రోల్ బంకుల బయట ప్రజలు బారులు తీరడం ఆందోళన కలిగిస్తోంది.

## తృణమూల్ నేతలకు

### అపాయింట్‌మెంట్ ఇవ్వని రాష్ట్రపతి

మొదటిపేజీ తరువాయి
రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ను కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరిన తృణమూల్ నేతలకు చుక్కెదురైంది. సమయాభావం వల్ల వారిని రాష్ట్రపతి కలవడం సాధ్యం కాదని అధికార వర్గాలు పేర్కొన్నాయి. పశ్చిమబెంగాల్‌లో ఆదివాసీలకు అందుతున్న సంక్షేమ పథకాలను రాష్ట్రపతికి తెలియజేసేందుకు 12 మంది సభ్యులతో కూడిన టీఎంసీ బృందం అనుమతి కోరగా.. ఈ మేరకు సమాధానం వచ్చింది. అయితే, వచ్చే వారం అయినా తమకు రాష్ట్రపతి సమయం కేటాయించాలని కోరుతూ ఆ బృందం మరో లేఖను రాష్ట్రపతి భవన్‌కు పంపించినట్లు తెలుస్తోంది. ఇటీవల రాష్ట్రతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా ప్రొటోకాల్ ఉల్లంఘన చోటుచేసుకొన్న విషయం తెలిసిందే. నాడు దీనిపై ముర్ము స్వయంగా అసంతృప్తి వ్యక్తంచేశారు. ఉత్తర బెంగాల్‌లో అంతర్జాతీయ ఆదివాసీ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించిందని నాడు తెలిపారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన తనకు సీఎం నుంచి గానీ.. మంత్రుల నుంచి గానీ అధికారిక స్వాగతం లభించలేదని పేర్కొన్నారు. తాను ముఖ్యఅతిథిగా హాజరుకావాల్సిన ఆదివాసీ సదస్సుకు ఆ రాష్ట్రప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడాన్ని ఆమె ప్రశ్నించారు. 9వ అంతర్జాతీయ సంతాల్ సదస్సులో ప్రసంగించడానికి రాష్ట్రపతి బెంగాల్‌లోని సిలిగుడికి వెళ్లిన సందర్భంగా ఈ పరిణామాలు చోటుచేసుకొన్నాయి. ఈ ఘటనపై అధికార, ప్రతిపక్షాల మధ్య పరస్పర విమర్శలు చెలరేగాయి.

## తిరుపతి నగర శివారులో భారీగా గ్యాస్ అక్రమ నిల్వలు

మొదటిపేజీ తరువాయి
అవిలాల పంచాయతీ పరిధిలో దాదాపు 400 గ్యాస్ సిలిండర్లను పౌరసరఫరాల శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గ్యాస్ సిలిండర్లు అక్రమంగా నిల్వ చేసినట్లు సమచారం అందుకున్న జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శేషాచల రాజు తన సిబ్బందితో వెళ్లి సోదాలు నిర్వహించారు. గో గ్యాస్ పేరుతో గోదాముల్లో సిలిండర్లు నిల్వ చేసినట్లు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. వైకాపా హయాంలో గో గ్యాస్ పేరుతో తిరుమలకు అక్రమంగా గ్యాస్ సరఫరా అయినట్లు గుర్తించారు. గో గ్యాస్ సంస్థకు 2019 వరకే గ్యాస్ సరఫరా అనుమతులున్నట్లు అధికారులు చెబుతున్నారు.

## పినపాకలో అభివృద్ధి జోరు... సంక్షేమ పథకాల అమలులో ఎమ్మెల్యే పాయం ముందంజ...

- ప్రజల సమస్యలపై వెంటనే స్పందన -- ఎమ్మెల్యే పనితీరుకు ప్రజల ప్రశంసలు.
- ఇందిరమ్మ ఇల్లు నుంచి రైతు భరోసా వరకు సంక్షేమ పథకాలు గ్రామాలకు చేరువ.
- మహిళలకు ఉచిత బస్సు, గృహ జ్యోతి ఉచిత కరెంట్‌తో కుటుంబాలకు ఊరట.
- పినపాకలో బలపడుతున్న కాంగ్రెస్ పార్టీ... భవిష్యత్తుపై కార్యకర్తల్లో నమ్మకం..



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు...

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
పినపాక నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పనితీరు ప్రజల్లో మంచి చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా చేయడంలో ఆయన చురుకుగా వ్యవహరిస్తున్నారని నియోజకవర్గ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకొని అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కారాలు చూపించడం వల్ల ఎమ్మెల్యేకు మంచి పేరు వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ జ్యోతి ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు బీమా రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, సబ్సిడీపై గ్యాస్ బండ, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పథకం, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, వంటి పథకాలు పినపాక నియోజకవర్గంలో ప్రజలకు అందుతున్నాయని చెబుతున్నారు. ఈ పథకాల వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు గణనీయమైన ఉపశమనం కలుగుతోందని ప్రజలు పేర్కొంటున్నారు.అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజల రక్షణ, సంక్షేమంపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి పెట్టడం వల్ల నియోజకవర్గంలో ప్రజల విశ్వాసం పెరుగుతోందని స్థానిక రాజకీయ వర్గాలు కూడా అభిప్రాయపడుతున్నాయి. ఇదే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వల్ల పార్టీపై ప్రజల్లో నమ్మకం మరింత పెరుగుతోందని విశ్లేషకులు చెబుతున్నారు.రాబోయే రోజుల్లో కూడా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతాయని, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయపరంపర కొనసాగుతుందని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పినపాకలో అమలవుతున్న ప్రధాన సంక్షేమ పథకాలు
కళ్యాణ లక్ష్మి ,గృహ జ్యోతి ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతు బీమా రైతు భరోసా సన్న వడ్లకు బోనస్ సబ్సిడీపై గ్యాస్ బండ ఇందిరమ్మ ఇండ్లు
రైతులకు ఉచిత కరెంటు.

**రాములు (రైతు, పినపాక మండలం):**
"రైతు బీమా, రైతు భరోసా సన్న వడ్లకు బోనస్ వంటి పథకాలు రైతులకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. ఎమ్మెల్యే కూడా రైతుల సమస్యలు వింటున్నారు."
లక్ష్మి (మహిళా సంఘ సభ్యురాలు):
"మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల మా ప్రయాణ ఖర్చులు తగ్గాయి. ప్రభుత్వ పథకాలు నిజంగా మాకు ఉపయోగపడుతున్నాయి."
సత్యం (యువకుడు):
"గ్రామాల్లో సమస్యలు చెప్పుకుంటే ఎమ్మెల్యే స్పందిస్తున్నారు. అభివృద్ధి పనులు కూడా కనిపిస్తున్నాయి."

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**
నరేంద్రమోది రైతులకు అందిస్తున్న (ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి) పథకం ద్వారా 22వ విడత నిధులు విడుదల చేసిన సందర్భంగా, ఆమనగల్ పట్టణంలో బీజేపీ ఆమనగల్ మున్సిపాలిటీ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆమనగల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ గీత చారి మాట్లాడుతూ, దేశంలోని ప్రతి రైతుకు పెట్టుబడి సహాయం కింద ?2000 చొప్పున అందించే పి ఎమ్ కిసాన్. పథకం రైతులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు.
రైతుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ కావడం వల్ల ఎలాంటి మధ్యవర్తులు లేకుండా రైతులకు



సహాయం అందుతోందని పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో జన్ ధన్ బ్యాంక్ ఖాతాల ద్వారా నేరుగా రైతుల అకౌంట్లలో డబ్బులు జమ చేయడం ఒక విప్లవాత్మక మార్పు అని అన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలు వ్యవసాయ రంగానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు.రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందిస్తూ వారి జీవితాలను బలోపేతం చేయడంలో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని పేర్కొంటూ, ఈ పథకాన్ని అమలు చేస్తున్న భారత ప్రభుత్వానికి మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ .ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కౌన్సిలర్స్ సునీత ప్రశాంత్, ఎర్రవోలు మహేష్, వెంకటయ్య, ధోలి మల్యా, మాజీ కౌన్సిలర్ ఝాన్సీ శేఖర్, శ్రీకాంత్ సింగ్, శ్రీశైలం యాదవ్, చెన్నకేశవులు, చెక్కల లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ, పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, బీజేపీ సీనియర్ నాయకులు అల్లాజి గౌడ్, రవి గౌడ్, బుచ్చయ్య, జంతుక జానయ్య ,తదితరులు పాల్గొన్నారు..

## జిల్లాలోని వలస గుత్తి కోయ గ్రామాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది.

- కరకగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని వలస గుత్తికోయ గ్రామాలైన నీలాద్రిపేటగండి,అశ్వాపురంపాడు ప్రజలకు ఏర్పాటు చేసిన సోలార్ వీధి దీపాలు,ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
కరకగూడెం పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ పరిధిలోని మారుమూల వలస గుత్తి కోయ గ్రామాలైన నీలాద్రిపేటగండి,అశ్వాపురం పాడు గ్రామాలలో ప్రజలకు శుక్రవారం నీలాద్రిపేట గండి గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఉచిత మెగా వైద్య శిబిరంతో పాటు సోలార్ వీధి దీపాలను కూడా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఉచిత మెగా వైద్య



శిబిరానికి సుమారుగా 70 కుటుంబాల నుండి 300 మంది ఆదివాసీ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వలస గుత్తి కోయ గ్రామాలకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు.వలస ఆదివాసి ప్రజల సంక్షేమం,అభివృద్ధి కొరకు నిత్యం కృషి చేస్తున్నామని తెలియజేశారు.విద్య,వైద్యం,రవాణా సౌకర్యాలను వారికి కల్పించేందుకు అన్ని శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ వారికి కూడా మెరుగైన జీవితాన్ని అందించడానికి ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులందరూ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలన్నింటిని కూడా వారికి అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఎవరైనా కొత్త వ్యక్తులు తమ గ్రామాల్లోకి ప్రవేశిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు.అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు చీరలు,నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.యువతకు టీ-షర్ట్స్ తో పాటు వాలీబాల్ కిట్లను అందజేశారు.స్కూల్ పిల్లలకు స్కూల్ బ్యాగులు,నోటుబుక్స్ తో పాటు సోలార్ స్టడీ ల్యాంప్స్ ను అందజేశారు.ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న గ్రామస్తులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులను పంపిణీ చేశారు.గ్రామాలలో ప్రజలకు సేవాలందించిన వైద్య బృందానికి ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.తమ గ్రామంలో సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేసినందులకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసి,పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి,ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు,ఎస్సైలు సురేష్,,పి.వి.ఎన్ రావు,సిబ్బంది పాల్గొన్నారు.

## షాబాద్ ఎంపీడీఓ కార్యాలయంలో వార్డు సభ్యులకు శిక్షణ సర్టిఫికేట్ల ప్రధానోత్సవం

**జనసముద్రం న్యూస్ మార్చ్ 13 చేవెళ్ల నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా.**
పెద్దవీడు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ఈ రోజు షాబాద్ మండల కేంద్రం ఎంపీడీఓ కార్యాలయంలో వార్డు సభ్యులకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు సభ్యులకు అధికారుల చేతుల మీదుగా శిక్షణ ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు.పాలనపై అవగాహన కోసం వార్డు సభ్యులకు తమ అధికారాలు, బాధ్యతలు మరియు గ్రామ అభివృద్ధిలో వారి పాత్రపై ఈ శిక్షణ ఇచ్చారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలను ఎలా చేరవేయాలి, వార్డు స్థాయిలో సమస్యల



పరిష్కారం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. శిక్షణను నిబద్ధతతో పూర్తి చేసిన సభ్యులను అభినందిస్తూ, వారు తమ వార్డుల అభివృద్ధికి కృషి చేయాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు మరియు శిక్షణ పొందిన వార్డు సభ్యులు పాల్గొన్నారు. సర్టిఫికేట్లు అందుకున్న వారిలో ఉత్సాహం నెలకొంది, గ్రామాల అభివృద్ధిలో ఇకపై మరింత చురుగ్గా పాల్గొంటామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్...





**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలు, వైద్య సిబ్బంది పనితీరు, ఔషధాల లభ్యత, పరిశుభ్రత తదితర అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోని ఔషధాల నిల్వ గదిని సందర్శించి అక్కడ నిల్వ ఉంచిన మందుల స్టాక్‌ను పరిశీలించారు. మందులపై ఉన్న ఎక్స్‌పైరీ తేదీలను స్వయంగా తనిఖీ చేసి గడువు ముగిసిన మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ రోగులకు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అవసరమైన అన్ని రకాల మందులు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం అవుట్ పేషంట్ విభాగాన్ని సందర్శించిన కలెక్టర్ రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద ఏర్పాటు చేసిన క్యూ లైన్లను పరిశీలించారు. ప్రతిరోజు ఆసుపత్రికి ఎంతమంది ఓపి రోగులు వస్తున్నారు అనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోగులు ఎక్కువసేపు వేచి ఉండకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.
ఓపి విభాగంలో క్యూ లైన్లో ఉన్న రోగులతో కలెక్టర్ మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఆసుపత్రి అధికారుల దృష్టికి తీసుకురావాలని రోగులకు సూచించారు.ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సమయానికి వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది కట్టుబడి పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన అన్ని రకాల మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని, ఔషధాల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో సూపరింటెంట్ డాక్టర్ రమేష్ ఆర్ సి ఓ డాక్టర్ చైతన్య,వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని మా ఆకాంక్ష

- శివశక్తి యూత్ ఆమనగలు

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**
శుక్రవారం ఉదయం ఆమనగల్ మున్సిపల్ పరిధిలో 15వ వార్డు రిషి టాలెంట్ హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థినిలకు ఆమనగల్ శివశక్తి యూత్ ఆధ్వర్యంలో 30 వ మందికి పరీక్ష ప్యాడ్ లను అందజేయడం జరిగింది. కమిటీ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థినీలు మొదటి ర్యాంకు సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని పాఠశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరుని తేవాలని అన్నారు... విద్యా విషయంలో ఎటువంటి సమస్యలు వచ్చిన మేమున్నామని విద్యార్థులకు మనోధైర్యాన్ని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో



ప్రధాన ఉపాధ్యాయులు అవ్వారి నిరంజన్, శివశక్తి యూత్ కమిటీ సభ్యులు ఎంగిలి శ్రీధర్, జజ్జాల నవీన్,గుండ్రాతి కుమార్ గౌడ్, జటావత్ తరుణ్, సందర్శగౌడ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

## నూతన సీఐ కి అభినందనలు

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్**
:ఆమనగల్లు ఎస్ హెచ్ ఓ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్ వెంకటేశ్వర్లను శుక్రవారం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచాలను అందించి శాలువాలతో సత్కరించి అభినందించారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని




ఆకాంక్షించారు. ఆయన వెంట ఆర్యవైశ్య సంఘం నాయకులు బిక్కుమండ్ల రమేష్ గుప్తా, జూలూరి గోపాల్, శ్రీను నాయక్ తదితరులు పాల్గోన్నారు

## మొల్ల జీవితం అందరికీ ఆదర్శనీయం



**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి మార్చ్ 13**
కోనరావుపేట మండలం లో కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు శుక్రవారం కోనరావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో శాలివాహన సభ్యులు మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ మొల్లమాంబ దేశం గర్వించదగ్గ మహిళ అని భావితరాలకు స్ఫూర్తిప్రదాత అని పేర్కొన్నారు తెలుగు భాషలో మొట్ట మొదట కవయిత్రిగా రామాయణ కావ్యాన్ని రాసి ఆమె అందరినీ విశేషంగా ఆకట్టుకున్నారని కొనియాడారు మాట్లాడుతూ మొల్ల జీవిత విశేషాలను తెలిపారు కార్యక్రమంలో శాలివాహన సంఘం నాయకులు వంగపల్లి శ్రీనివాస్ మండల యూత్ అధ్యక్షులు వంగపల్లి రాము ఉపసర్పంచ్ శేఖర్ దేవరాజు పోతుకంటి లింగం భూమలింగం ఇద్దగిరి రవి దుర్గయ్య నారాయణ కనకయ్య మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 13, 2026:**






విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో, నస్పూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి భోజనశాల, వంటశాల, అత్యవసర సామాగ్రి నిల్వలు, విద్యార్థుల హాజరు పట్టిక, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అనేక చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు, విద్యుత్, త్రాగునీరు, విద్యార్థిని విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందిస్తుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య ఈ సంవత్సరం 3 శాతం పెంపొందిందని, మరింత పెంపొందించేలా ఉపాధ్యాయులకు కృషి చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు.

మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు తీరును మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ తో కలిసి పరిశీలించారు. కార్యక్రమం అమలుపై గ్రామపంచాయతీ సర్పంచ్ లు, మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపాలిటీ మేయర్/చైర్ పర్సన్ లు, డిప్యూటీ మేయర్/ వైస్ చైర్ పర్సన్ లు, కార్పొరేటర్లు/ కౌన్సిలర్లకు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. జూన్ 12వ తేదీ వరకు 99 రోజుల పాటు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి లలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న పైళ్ల క్లియరెన్స్ తదితర అంశాలపై కార్యాచరణ, సమాజ హిత అంశాలపై ప్రణాళికలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. సామాజిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, కార్యక్రమంలో భాగంగా 2, 3 వార్డులలో 3, 4 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రజా ప్రతినిధులు కార్యక్రమాలలో పాల్గొని ప్రజలను భాగస్వామ్యులను చేయాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ నిరంతరాయంగా కొనసాగించాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి జిల్లాలో జాతీయ రహదారి విస్తరణ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన భూసేకరణకు సంబంధించి అందిన దరఖాస్తుల పరిష్కారం వివరాలను పరిశీలించారు. అభివృద్ధిలో భాగంగా భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన 63, 163జి రహదారుల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని దేవులవాడ, మందమర్రి, తిమ్మాపూర్, కోటపల్లి ప్రాంతాలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కార చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల అధికారులు ఉపాధ్యాయులు, 14వ డివిజన్ కార్పొరేటర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమికి ప్రారంభించనున్న భద్రగిరి మార్ట్.





**•ప్రకటించినఐటీడీఏ పీవో బి. రాహుల్**

**జన సముద్రం న్యూస్ మార్చి 13 రామావరపుల బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

సహజ సిద్ధమైనగిరిజన ఉత్పత్తులు, వాటి పోషక విలువలు ఆరోగ్య ప్రయోజనాలను గుర్తించి ప్రజలకు అత్యంత చేరువగా అందుబాటులో లభించేలా ప్రస్తుత ఉన్న గిరి బజారును భద్రగిరి మార్ట్ గా రూపకల్పన చేసి ఈనెల శ్రీరామనవమి పండుగనాడు ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నందున సంబంధిత అధికారులు మీకు అప్పగించిన పనులను సోమవారం నాటికి పూర్తి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో త్వరలో ప్రారంభించబోయే భద్రగిరి మార్ట్ కి వివిధ నిత్యవసర వస్తువులు సేకరణకు నియమించబడ్డ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన యూనిట్ అధికారుల వారీగా ఎస్ హెచ్ జి గ్రూపు మహిళలు తయారు చేస్తున్న వివిధ రకాల సహజ సిద్ధమైన ముడి సరుకులు మరియు గిరిజన రైతుల నుండి సేకరించవలసిన బియ్యం పప్పు ధాన్యాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు కొన్ని సూచనలు లు మనం సేకరించే ప్రతి వస్తువు నాణ్యతగా మన్నికైనదిగా ఉండాలని ముఖ్యంగా తేనె మిల్లెట్ బిస్కెట్లు, పప్పుధాన్యాలు, వివిధ రకాల బియ్యం ఇతర గృహపకరణాలకు ఉపయోగపడే ప్రతి సరుకులు ఆర్గానిక్ సంబంధించినవే ఉండాలని అన్నారు. 88 ఎస్సిహెచ్జి మహిళా సంఘాలు మన గిరి ప్రొడక్ట్స్ అడవి ఫలాలు ప్రాచుర్యంలోకి తీసుకురావడమే కాక భద్రగిరి మార్ట్ కు వచ్చే వినియోగదారులకు సంతృప్తి చెందేలా చూడవలసిన బాధ్యత మనపై ఉందని అన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ ఏడి మరియు డీఈవో, ఏఒ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కొన్ని సూచనలు ఇస్తూ భద్రాచలంలో ప్రారంభించబోయే భద్రగిరి మార్ట్ కి వ్యవసాయ శాఖ సహకారం తప్పనిసరిగా కావాలని, మీ పరిధిలో ఉండే గిరిజన రైతులు వారు సేంద్రియ ఎరువులతో పండించే వివిధ రకాల పంటలు మధ్య దళారుల పాలు కాకుండా నేరుగా భద్రగిరి మార్ట్ కి అమ్మకాలు జరిపేలా చూడాలని, అలాగే డైరీ ఫారం కు సంబంధించిన ఆవు నెయ్యి గేదె నెయ్యి తో పాటు నాటు కోడిగుడ్లు కూడా నాణ్యతగా ఉన్నది తప్పనిసరిగా తీసుకుంటామని, అందుకు సంబంధించిన డాటా సోమవారం నాటికి ఐటీడీఏ ఉద్యానవన అధికారికి అందించాలని అన్నారు. గిరిజన ఎస్ హెచ్ జి మహిళలకు మరియు రైతులకు ఆర్థికంగా చేయూత అందించడానికి ఏర్పాటు చేస్తున్న భద్రగిరి మార్ట్ కి తప్పనిసరిగా మీ యొక్క సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏవో సున్నం రాంబాబు, ఏపీవో పవర్ వేణు, ఏసీఎంవో రమేష్, పి వి టి జి అధికారి గనియ, డి ఎం జి సి సమ్మయ్య, డీఎస్ఓ ప్రభాకర్ రావు, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు ఇబ్బందులు లేకుండా గ్యాస్ సిలిండర్ల నిల్వలు,

**•రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 13, 2026:**





ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తెలంగాణ రాష్ట్రంలో ఎల్ పి జి సిలిండర్ల నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, నీటిపారుదల, సంబంధిత శాఖల అధికారులతో ఎల్ పి జి సిలిండర్ల నిల్వలు, సాగునీటి ప్రాజెక్టులలో నీటి నిల్వలు, రబీ పంటల సాగు, ధాన్యం కొనుగోలు కార్యచరణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అధికారులు ఆయిల్ కంపెనీలలో ప్రతిరోజు సమీక్షించాలని తెలిపారు. జిల్లా స్థాయిలో ఎల్ పి.జి డీలర్లతో సమావేశం నిర్వహించి జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి ప్రతిరోజు సమీక్షించాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులలో సాగునీటికి, త్రాగునీటికి సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని, సక్రమంగా వినియోగించుకునేలా కార్యచరణ రూపొందించాలని తెలిపారు. రబీ పంటల సాగులో భాగంగా వరి, మొక్కజొన్న, కూరగాయల పంటలు సాగు చేస్తున్నారని, ఈ క్రమంలో రైతులకు ఇబ్బందులు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పంట మార్పిడి విధానంలో భాగంగా వాణిజ్య, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆయిల్ ఫామ్ సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని, ఆ దిశగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులకు పంటల సాగుకు అవసరమైన మెలకువలను అందించి పంట దిగుబడి పెంపొందించేలా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మాట్లాడుతూ ఎల్ పి జి సిలిండర్లపై మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలపై జిల్లాల కలెక్టర్లు వెంటనే స్పందించాలని తెలిపారు. రబీ సీజన్ ధాన్యం కొనుగోలుపై ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, అవసరమైన గోనె సంచుల నిల్వలు, గోదాముల వివరాలు సమర్పించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో శాఖల వారీగా చేపట్టే కార్యక్రమాలపై ప్రతిరోజు సమీక్షించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలో గ్యాస్ సిలిండర్ల నిల్వలు అవసరానికి సరిపడా అందుబాటులో ఉన్నాయని, సిలిండర్ల డీలర్లతో సమావేశం నిర్వహించి బుకింగ్, నిల్వలపై సమీక్షిస్తున్నామని, కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు తీసుకుంటామని, జిల్లాస్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రబీ సీజన్ లో వరి, మొక్కజొన్న, కూరగాయల పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులలో సాగునీటికి, త్రాగునీటికి సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రబీ పంటల ధాన్యం కొనుగోలు కొరకు ముందస్తు ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నామని తెలి. ఈ కార్యక్రమంలో డి సి పి ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల ఎ సి పి ప్రకాష్, నీటిపారుదల శాఖ ఈ ఈ విష్ణు ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, పౌరసరఫలాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ దేవికి పూజ పెన్నుల పంపిణీ

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి మార్చి 13**





రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో మండల విద్యాధికారి మురళి నాయక్ ఉపాధ్యాయు రాళ్లు ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణ తో ఉండాలని భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయంగా నిలవాలని విద్యాధికారి మురళి నాయక్ విద్యార్థులకు తెలియజేశారు విద్యాధికారి మాట్లాడుతూ నేటి ఆధునిక యుగములో విద్యార్థులు అత్యున్నత స్థాయికి ఎదగాలని ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు అనుగుణంగా ఫలితాలను తేవాలని విద్యార్థులకు సూచించారు ప్రతి సంవత్సరం పదోవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఆత్మస్థైర్యంతో భయపడకుండా ఇష్టంగా పరీక్షలు రాయాలని అధిక సంఖ్యలో ఉత్తీర్ణత తేవాలని విద్యార్థులకు తెలియజేశారు ఈ సందర్భంగా విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేసి వారికి హాల్ టికెట్స్ అందజేసి ప్రభుత్వ పాఠశాలలో ఘనవిజయం సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు ఈ కార్యక్రమంలో చిరంజీవి మధుకర్ స్వప్న నాగరాణి పద్మ భాగ్యలక్ష్మి టి రేణుక శ్రీధర్ హైమద్ మల్లేశం బన్నాజీ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# UPS స్కూల్లో ఏర్పాటుచేసిన స్వపరిపాలన దినోత్సవం




మార్చాల గ్రామంలో ఖులా స్కూల్లో ఏర్పాటుచేసిన స్వపరిపాలన దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి గారు మరియు ఉప సర్పంచ్ నిజాముద్దీన్, పంచాయతీ కార్యదర్శి బండపల్లి రమేష్ వార్డు సభ్యులు సభ్యులు వట్టేపు కిషోర్, మాయని సుమంతరాజశేఖర్,డొక్కా రజిత మల్లేష్, సందడి పర్వత్ రెడ్డి,ఎం సికిందర్, ఆలకుంట అక్షయ విశ్వేశ్వర్, అదిరాల యాదయ్య, మేకల బాలరాజ్,బిజినపల్లి స్వాతి బాలరాజు, పల్స అనురాధజంగయ్య, కంకల అలివేల జంగమయ్య తదితరులు పాల్గొన్నారు , స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ,ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# 99 రోజుల కార్యక్రమం ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 13, 2026:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం, రామారావుపేట గ్రామపంచాయతీలలో కొనసాగుతున్న కార్యక్రమాలను జైపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు లతో కలిసి ఆకస్మికంగా సందర్శించి పనుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి శుక్రవారం అన్ని గ్రామపంచాయతీలు ఖచ్చితంగా డ్రైడే నిర్వహించాలని, గ్రామంలో ప్రతిరోజు పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మృగ కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. త్రాగునీటి సరఫరాను పరిశీలించి, మోటార్లకు విద్యుత్ వినియోగాన్ని తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని, ప్రతి రోజు ఉదయశీ 2 గంటలు, సాయంత్రము 1 గంట అవసరం ఉన్న మేరకే బోర్లను వినియోగించాలని, విద్యుత్ వినియోగాన్ని తగ్గించాలని, ప్రతి నల్లాకు ఆన్ – ఆఫ్ బిగించాలని గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి సకాలంలో పనులు పూర్తిచేసేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందారం గ్రామ సర్పంచ్ ఫయాజుద్దీన్, పంచాయతీ కార్యదర్శులు ఎ.సుమన్, డి.రజిత, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి,

**•తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 13 , 2026:






ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు- కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ., ఏ.ఈ.ఆర్.ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణ సంబంధిత మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏ ఈ ఆర్ ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి - కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో ఇప్పటి వరకు 61.6 శాతం మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి అయిందని తెలిపారు. బూత్ స్థాయి అధికారులతో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షిస్తామని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా డూప్లికేట్ ఓట్ల తొలగింపుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫారం 6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అధికారుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, ప్రత్యేక ఉపపాలనాధికారి చంద్రకళ, తహసీల్దార్లు, ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:






బీబీనగర్ మండల పరిధిలోని వెంకిర్యాల గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు. మహిమాన్వితము శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయం.మొక్కిన మ్రొక్కులు,కోరిన కోరికలు తీర్చే గ్రామ ప్రజల ఇలవేల్పు అని ఆలయ పురోహితులు బీబీనగర్ మండల గౌడ సంఘ అధ్యక్షులు చెరుకు బాల్ రాజ్ గౌడ్ తెలిపారు.ప్రతి యేడు హోలీ కామ దహనం నుంచి ఉగాది మధ్యన ఏడు రోజులపాటు బ్రహ్మోత్సవాలు ఘనంగా జరపటం గ్రామంలో ప్రత్యేకత సంతరించుకొనుంది అన్నారు.మూడు రోజులపాటు అధ్యాయనోత్సవాలు,ఐదు రోజులపాటు బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా జరగనున్నట్లు తెలిపారు.పాత కోట గోడ లో వెలసిన లక్ష్మీనారాయణుడు గ్రామంలోకి వెనకకు రావడం వల్ల వెంకిర్యాలుగా పేరు వచ్చిందన్నారు.నాడు బండ ల మధ్య వెలుగును చూసిన గొర్ల కాపరి చుట్టూ చీకటిగా ఉండి బండ గుహలు వెలుగులు చూసిన క్రమంలో భగవత్ స్వరూపం నాటి నుంచి నేటి వరకు గ్రామ ప్రజలకు అన్ని విధాలుగా ఆదుకుంటున్న దైవముగా ప్రజలలో ప్రగాఢ విశ్వాసం. గ్రామంలో జరిగే శుభకార్యాలకు స్వామివారి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమం చేపట్టడం ఆనవాయితీగా వస్తుంది.ప్రతిరోజు ధూప దీప నైవేద్య కార్యక్రమాలు ఇతర కార్యక్రమాలను,ప్రతి శనివారం ఆలయంలో నిత్య కార్యక్రమములతో పాటు అన్నదానం కార్యక్రమం జరుగుతుందన్నారు.గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందుతున్నారని సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కసిరెడ్డి ఇందిర నారాయణరెడ్డి,మాజీ ఆలయ కమిటీ చైర్మన్ రాచమల్ల శ్రీనివాసులు,,సర్పంచ్ చింతల లక్ష్మీనారాయణ,ఉపసర్పంచ్ లక్ష్మణ్,ఆలయ కమిటీ సభ్యులు,వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసిన మల్కాజిగిరి లోక్‌సభ సభ్యుడు ఈటల రాజేందర్

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మార్చ్ 13



- మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న బొల్లారం రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయాలని వినతిపత్రం అందించారు.
- బొల్లారం రైల్వే స్టేషన్ ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులకు, ఉద్యోగులకు, విద్యార్థులకు మరియు పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు ముఖ్య కేంద్రంగా ఉంది.
- హైదరాబాద్ ఉత్తర ప్రాంతాలను నగరంలోని ఇతర ప్రాంతాలతో కలిపే కీలక రవాణా కేంద్రంగా ఈ స్టేషన్ ఉందని వినతిపత్రంలో పేర్కొన్నారు.
- ప్రయాణికుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న ప్లాట్‌ఫారమ్‌లు, వేచి ఉండే గదులు, టికెటింగ్ సదుపాయాలు, ఇతర ప్రయాణికుల సౌకర్యాలు తగినంతగా లేనందువల్ల.. ప్రయాణికుల భద్రత, సౌకర్యం కోసం స్టేషన్‌ను ఆధునీకరించడం అవసరమని పేర్కొన్నారు.
- ఈ నేపథ్యంలో అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద బొల్లారం రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని మంత్రి ని కోరారు.
- ఈ పథకంలో స్టేషన్‌ను చేర్చడం వల్ల ఆధునిక సౌకర్యాలు, మెరుగైన రాకపోకలు ఏర్పడి ప్రయాణికులకు మరింత సౌలభ్యం కలుగుతుందని తెలిపారు.
- అలాగే ఈ అభివృద్ధి వల్ల స్థానిక ప్రజలకు ప్రయోజనంకలగడమే కాకుండా హైదరాబాద్ ప్రాంతంలోని రైల్వే నెట్‌వర్క్ కూడా మరింత బలపడుతుందని పేర్కొన్నారు.
- కాబట్టి బొల్లారం రైల్వే స్టేషన్ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర రైల్వే మంత్రిని కోరారు.

# మైసమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామవత్ రవీంద్ర కుమార్



చింతపల్లి, మార్చి 13: జన సముద్రం న్యూస్ ప్రతినిధి

చింతపల్లి మండల కేంద్రంలోని మైసమ్మ తల్లి దేవాలయాన్ని నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, దేవరకొండ మాజీ శాసనసభ్యుడు రామవత్ రవీంద్ర కుమార్ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వేదమంత్రాల నడుమ పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రామవత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ మైసమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతూ ప్రజల జీవనోపాధి మరింత మెరుగుపడాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యాలు కలగాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎల్లంకి అశోక్, వర్కాల మాజీ సర్పంచ్ వింజమూరు రవి, మైనార్టీ నాయకుడు ఖాలేద్, ఉప్పల యాదయ్య, గట్టుపత్తి వెంకటేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ చనమోని అంజిబాబు తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు

## అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న సీఐ అశోక్ రెడ్డి...






**నేరాలకు నో.... శాంతి భద్రతలకు అవును....**

**అక్రమార్కులకు కఠిన హెచ్చరిక...**

**అశ్వాపురంలో కట్టుదిట్టమైన పోలీసింగ్...**

**ప్రజల విశ్వాసం గెలుచుకున్న సీఐ...**

**అశ్వాపురం మండలంలో కట్టుదిట్టమైన శాంతి భద్రతలు..**

**పేకాట -- గంజాయి -- అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం.**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

అశ్వాపురం మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి సమర్థవంతంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. మండల పరిధిలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటూ చట్ట విరుద్ధ పనులకు అడ్డుకట్ట వేస్తున్నారు.పేకాట, మట్కా, గుట్కా, గంజాయి స్మగ్లింగ్ వంటి అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక దాడులు నిర్వహిస్తూ అక్రమార్కులపై ఉక్కుపాదం మోపుతున్నారు. దీంతో అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని రాత్రి వేళల్లో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహిస్తూ గ్రామాలు, కాలనీల్లో గస్తీ పెంచుతున్నారు. దీంతో ప్రజల్లో భద్రతా భావం మరింత పెరిగిందని స్థానికులు అంటున్నారు.ఇక యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండేందుకు పాఠశాలలు, కాలేజీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు చైతన్యం కల్పిస్తున్నారు. సమాజంలో శాంతి భద్రతలు కాపాడటంలో సీఐ అశోక్ రెడ్డి తీసుకుంటున్న చర్యలు ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

ప్రజల అభిప్రాయాలు

"అశ్వాపురం మండలంలో శాంతిభద్రతలు గణనీయంగా మెరుగయ్యాయి. సీఐ అశోక్ రెడ్డి తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం."

--- స్థానిక వ్యాపారులు..

"రాత్రి వేళల్లో పెట్రోలింగ్ పెరగడంతో ప్రజలకు భద్రతా భావం కలిగింది."

--- గ్రామస్తులు.

"యువత మత్తుకు దూరంగా ఉండేందుకు చేస్తున్న అవగాహన కార్యక్రమాలు చాలా ఉపయోగకరం."

--- విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు...

# గొంతెండుతున్న పల్లె రాయినిగూడెంలో తాగునీటి సమస్య తీవ్రం

చింతపల్లి, మార్చి 13: జనసముద్రం న్యూస్ ప్రతినిధి



చింతపల్లి మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామంలో మిషన్ భగీరథ తాగునీటి సరఫరా సక్రమంగా లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొన్ని రోజులుగా సరిపడా నీరు అందక ప్రజలు దాహార్తితో అలమటిస్తున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయాన్ని సంబంధిత శాఖ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఇప్పటివరకు సరైన పరిష్కారం లభించలేదని తెలిపారు. మూడు రోజుల క్రితం గ్రిడ్ ఏఈఈని సంప్రదించగా మోటార్లకు చిన్నపాటి మరమ్మతులు చేస్తున్నామని, అవి పూర్తయిన తర్వాత నీటి సరఫరా యథావిధిగా జరుగుతుందని హామీ ఇచ్చారని చెప్పారు. అయితే ప్రస్తుతం కూడా రోజుకు కేవలం రెండు బిందెల నీరే వస్తోందని గ్రామ ప్రజలు వాపోతున్నారు.

వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో తాగునీటి సమస్య మరింత తీవ్రంగా మారే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే గ్రిడ్ అధికారులు గ్రామాన్ని సందర్శించి సమస్యను పరిశీలించి, గ్రామానికి సరిపడా మంచినీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని రాయినిగూడెం మాజీ సర్పంచ్ ఏ.సి. నర్సింహా డిమాండ్ చేశారు.

# బీబీనగర్ మండలంలో ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు

**•పూలమాలలు వేస్తున్న కుమ్మరి సంఘం సభ్యులు**

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:



బీబీనగర్:-తెలుగు కవయిత్రి కుమ్మర్ల మాతృమూర్తి శ్రీశ్రీశ్రీ కుమ్మర మొల్లమాంబ 586 వ జయంతి సందర్భంగా బీబీనగర్ మండలంలో కుమ్మరి సంఘం మండల అధ్యక్షులు దేవరుప్పల కూమార స్వామి ఆధ్వర్యంలో పోచంపల్లి చౌరస్తాలో మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కూమార స్వామి మాట్లాడుతూ తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఆమె చరిత్ర ప్రతి ఒకరికి తెలియాల్సి ఉందని గుర్తు చేశారు.బీబీనగర్ మండల కేంద్రంలో మొల్లమాంబ విగ్రహ ఏర్పాటు అందరి సహకారంతో ఏర్పాటు చేసుకుందమని కుమ్మరులు కలిసి రావాలని పిలుపునిచ్చారు.కుమ్మరులు రాజకీయంగా ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం మండల నాయకులు దేవరుప్పల రామ్ చందర్,నెల్లుట్ల బాలకృష్ణ, దేవరుప్పల రమేష్,కొలిచేలమే రమేష్,రాము,రజనీ,దేవరుప్పల శ్రీకాంత్,నెల్లుట్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# 2017 లో రానున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్ల కార్యాచరణ పై నిర్వహించిన ప్రత్యేక సమావేశం.

- దేవాలయ పరిసరాలు మరియు గోదావరి స్నాన ఘట్టాల వద్ద పరిశీలించిన ప్రజా ప్రతినిధులు, అధికారులు

జన సముద్రం న్యూస్ మార్చి13 రామావఝుల బ్యూరో చీప్ టెంపుల్ టౌన్ భద్రాచలం





వచ్చే సంవత్సరం జరగబోయే గోదావరి పుష్కరాలకు తరలివచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలతో పాటు ప్రస్తుతం ఉన్న గోదావరి ఘాట్లు, కొత్తగా నిర్మాణం చేపట్టే గోదావరి ఘాట్లు నాణ్యతతో పదికాలాలపాటు ఉండేలా ముఖ్యంగా గోదావరి వరదలకు కొట్టుకుపోకుండా నిర్మాణం చేపట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సబ్ కలెక్టర్ ఛాంబర్ లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఐటిడిఏ పిఓ బి.రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ కలిసి గోదావరి పుష్కరాలకు చేపట్టవలసిన కార్యాచరణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు గోదావరి ఘాట్లు వాజేడు వెంకటాపురం మధ్యలో ఉన్న సుబ్బంపేటలో ప్రత్యేక ఘాట్లు నిర్మాణం చేపట్టాలని అలాగే మల్లేపల్లి గ్రామంలో తప్పనిసరిగా గోదావరి ఘాట్లతోపాటు పురాతన దేవాలయాలను కూడా పూర్వ వైభవం తీసుకువచ్చి అభివృద్ధిలోకి తేవాలని గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులు తప్పనిసరిగా ఆ దేవాలయాలకు సందర్శిస్తారని కలెక్టర్కు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉన్న ఘాట్లను మరమ్మత్తులు చేయించాలని, అవసరం ఉన్నచోట తప్పనిసరిగా నూతనంగా ఘాట్లు నిర్మాణం చేపడతామని, అందుకు అధికారులు నివేదికలు సిద్ధం చేయాలని అన్నారు. ఘాట్ల నిర్మాణం తో పాటు రోడ్లు కూడా మరమ్మతులు చేయించి కొత్తగా రోడ్ల నిర్మాణం చేపడతామని, సారపాక బ్రిడ్జి పక్కన గోదావరి ఘాట్ నిర్మాణానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తామని అన్నారు. అలాగే శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటామని ముఖ్యంగా భద్రాచలం పట్టణానికి వచ్చే అన్ని రూట్లో విద్యుత్ దీపాల అలంకరణ చేస్తామని, ప్రస్తుతము ఉన్న కరకట్టను ఎత్తు పెంచుతున్నామని అన్నారు. అనంతరం గోదావరి కరకట్ట పక్కన ఉన్న డంపింగ్ యార్డ్ ను పరిశీలించి సుందరయ్య నగర్ మరియు ముదిరాజ్ బజార్ కి సంబంధించిన ప్రజల కోరిక మేరకు ఈ డంపింగ్ యార్డ్ లో చెత్తను వేయకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని, డంపింగ్ యార్డ్ లో ఎవరైనా చెత్తను వేస్తే జరిమానా విధించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం జరిగే మిథిలా స్టేడియం ను పరిశీలించి కళ్యాణానికి సంబంధించిన ఏర్పాట్లను ఏ విధంగా జరుగుతున్నవి సంబంధిత డి ఈ ని అడిగి తెలుసుకుని వీఐపీలకు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి ఈ వెంకటేశ్వర్, ఆర్ అండ్ బి ఈ ఈ నాగేశ్వరరావు, సిపిఓ సంజీవరావు, ఏ ఈ వెంకటేశ్వర్లు, డి ఈ రవీందర్, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ భక్త కుమ్మరి మొల్ల మాంబ జయం తి వేడుక

- కవయిత్రి మొల్ల జీవితం అందరికీ ఆదర్శం
- పూలమాలవేసి నివాళి అర్పించిన ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, సర్పంచ్ పూనెం కృష్ణ.

జన సముద్రం న్యూస్ మార్చి13 రామావఝుల బ్యూరో చీప్ టెంపుల్ టౌన్ భద్రాచలం.





సామాన్యులకు అర్థమయ్యే రీతిలో, అచ్చ తెలుగు నుడికారంతో రామాయణాన్ని రచించి ప్రజలకు అందజేసిన కవయిత్రి "మొల్లమాంబ" గొప్ప దార్శనికురాలని ఎమ్మెల్యే వెంకటరావు అన్నారు. కుమ్మరి మొల్ల జయంతి సందర్భంగా కుమ్మర శాలివాహన ప్రజాపతి సంఘం (కె.ఎస్.పి) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మొల్ల చిత్రపటానికి పూలమాలవేసి ఎమ్మెల్యే నివాలీలు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరావు మాట్లాడుతూ... రామాయణాన్ని సరళంగా రచించి కవిపోషకులైన శ్రీకృష్ణదేవరాయల మన్ననలు సైతం పొందిన కవయిత్రి మొల్ల జీవితం అందరికీ ఆదర్శమన్నారు. భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ మాట్లాడుతూ... తెలుగు కవితా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని పొందడంతో పాటు నాటి సమాజంలో నెలకొన్న లింగ, కుల వివక్షతలను బద్దలు కొట్టి చరిత్రలో చిరస్థాయిగా మొల్లమాంబ నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు గంగాధర వీరయ్య, గౌరవ సలహాదారులు కొలిచలం నవీన్, డివిజన్ అధ్యక్షులు విజ్జిగిరి రాజా కిరణ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇందారపు లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు నిమ్మనుగొట్టి రవికుమార్, ఉపాధ్యక్షులు రెల్లీ తాతారావు, సహాయ కార్యదర్శి దడపల్లి సత్యనారాయణ, కోశాధికారి విజ్జిగిరి రవితేజ, ఇటికల కోటేశ్వరరావు, సిలివేరు భద్రయ్య, సిలివేరు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజా నాయకురాలు కల్వకుంట్ల కవిత: రాకేష్ గైక్వాడ్

- రాకేష్ గైక్వాడ్ ఆధ్వర్యంలో ఘనంగా కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు

హైదరాబాద్ జన సముద్రం న్యూస్:



తెలంగాణ ఆత్మగౌరవం కోసం నిరంతరం పోరాడే ధైర్యవంతురాలు మహిళా శక్తికి ప్రతీక ప్రజల కోసం సేవ చేసే నాయకురాలు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క జన్మదినం సందర్భంగా హరి బోలి డివిజన్ తెలంగాణ జాగృతి యువ నాయకులు రాకేష్ గైక్వాడ్ మిత్రబృందం ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లను అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాకేష్ గైక్వాడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కోసం ఎన్నో పోరాటాలు చేసి తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న కల్వకుంట్ల కవితను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేస్తు, మహిళా ధైర్యానికి ప్రతిరూపం తెలంగాణ గౌరవానికి ప్రతీక, పదవులు వచ్చినా పోయిన ప్రజల కోసం చేసే సేవా ఎప్పటికీ నిలిచి పోతుందని ప్రజల గుండెల్లో ఆదరణతో ముందుకు వెళుతున్న కల్వకుంట్ల కవితకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని కవిత ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం పురోగతి సాధిస్తుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫౌండర్ చైర్మన్ వ్యాసభట్టు శ్రీవాణి చౌదరి, తెలంగాణ జాగృతి స్టేట్ కార్యనిర్వాక కార్యదర్శి ధూగుంట్ల నరేష్ ప్రజాపతి, తెలంగాణ జాగృతి యూత్ వింగ్ అల్వాల జితేందర్, బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ ఏల్కొండ రామకోటి, ఎస్టీ సెల్ నాయకుడు రాంజీ నాయక్, తెలంగాణ జాగృతి హైదరాబాద్ అధ్యక్షులు మహేందర్ ముదిరాజ్, తెలంగాణ జాగృతి వ నాయకులు హర్ష అస్తానా, శ్రీకర్, రాజు తారకేశ్వరి నేత ,రాజ్ కుమార్, ఓంకార్ స్వామి, నందాల అనిల్ కుమార్, నితీష్, నిలై భూషణ్ రాయ్, అస్థాన, రూప్ సింగ్, సచిన్, శశి, పల్లవి ముఖేష్, రాహుల్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి....

- పరీక్షా కేంద్రాలను సందర్శించిన మండల విద్యాధికారి ఉమారాణి....

మెదక్ జిల్లా, ప్రతినిధి, మార్చి 13( జన సముద్రం న్యూస్):-





మెదక్ జిల్లా కొల్చారం మండలంలో మార్చి 2026 సంవత్సరానికి నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల విద్యాధికారి ఉమారాణి తెలిపారు. శుక్రవారం కొల్చారం మండలంలో మొత్తం నాలుగు పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో కలిపి మొత్తం 690 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు విద్య అధికారి ఉమా రాణి తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు ఇతర మౌలిక వసతులు అన్ని సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయడానికి తగిన చర్యలు తీసుకున్నామని చెప్పారు. అలాగే, విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా తల్లిదండ్రులు కూడా సహకరించాలని మండల విద్యాధికారి సూచించారు. పదవ తరగతి పరీక్షలు విద్యార్థులందరికీ మండల విద్యాధికారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# బ్రహ్మయ్యకు న్యాయం ఎప్పుడు...?

- కాంగ్రెస్ విజయానికి కష్టపడ్డ నేతకు ఇప్పటికీ నామినేటెడ్ పదవి దక్కలేదు.
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బలమైన నాయకుడిగా గుర్తింపు.
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జోక్యం చేసుకొని న్యాయం చేయాలని అనుచరుల డిమాండ్.

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:



గడచిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కష్టపడి పనిచేసిన నాయకుల్లో ఒకరైన ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ మాజీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్యకు ఇప్పటివరకు ఎటువంటి నామినేటెడ్ పదవి కేటాయించకపోవడంపై ఆయన అనుచరుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయానికి కీలకంగా నిలిచిన ప్రచార కార్యక్రమాల్లో బ్రహ్మయ్య చురుకుగా పాల్గొన్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపు మేరకు కష్టపడి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపులో కీలక పాత్ర పోషించినట్లు పార్టీ కార్యకర్తలు గుర్తు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన బలమైన నాయకుడిగా పేరుగాంచిన బ్రహ్మయ్య ప్రజల సమస్యలపై ఎప్పుడూ ముందుండి స్పందిస్తూ మంచి పేరు సంపాదించుకున్నారు. ఉమ్మడి జిల్లాలో ఆయనకు విస్తృత స్థాయిలో కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు. అయితే పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు ఆయనకు ఎటువంటి పదవి కేటాయించకపోవడంపై ఆయన వర్గం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తోంది. ప్రస్తుతం పార్టీకి నిబద్ధతతో పనిచేసిన నాయకులకు ప్రాధాన్యం ఇవ్వాలని, బ్రహ్మయ్యకు తగిన నామినేటెడ్ పదవి ఇవ్వాలని ఆయన అనుచరులు కోరుతున్నారు. పార్టీ కోసం కష్టపడిన నాయకులను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జోక్యం చేసుకొని బ్రహ్మయ్యకు తగిన న్యాయం చేయాలని ఆయన వర్గం స్పష్టంగా డిమాండ్ చేస్తోంది. బ్రహ్మయ్య వంటి కష్టపడి పనిచేసే నాయకులకు సరైన గుర్తింపు లభిస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందని కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# కేర్ హెల్త్ ఏజెంట్ తో నిరుద్యోగులకు ఒక గొప్ప వరం

- కొండ రవీందర్
- ఏజెన్సీ డెవలప్మెంట్ ఆఫీసర్

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:




భువనగిరి:-కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్ ద్వారా నిరుద్యోగులకు ఒక గొప్ప వరమని కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెన్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ కొండా రవీందర్ అన్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో కుటుంబానికి హెల్త్ ఇన్సూరెన్స్ అవసరం అని అన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ స్థాపించి దాదాపుగా 13 సంవత్సరాలు అయ్యిందని అనేకమంది పాలసీ దారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని మల్టీ స్పెషల్టి హాస్పటల్లో చెల్లుబాటు అవుతున్నాయని, ఏజెంట్ దారులు కూడా పాలసీ దారులకు ఇబ్బంది లేకుండా 24 గంటలు అనునిత్యం వారిని పర్యవేక్షిస్తూ ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకున్న ప్రతి కుటుంబానికి అండగా ఎప్పుడు అండగా నిలుస్తుందని అన్నారు. ఏజెంట్ కోడ్ తీసుకుదలిచినవారు ఈనెల 12 తారీకు నుండి 18 తారీకు వరకు రిజిస్ట్రేషన్ అవుతుందని అలాగే నేరుగా జిల్లా కార్యాలయం భువనగిరి లో సెల్ నెం.8019906183 సంప్రదించగలరని తెలిపారు. బెస్ట్ బిజినెస్ ఒపోర్ట్యూనిటీ, కేర్ టీం బిల్డ్ ఈవెంట్ హెల్త్ కేర్ ఏజెన్సీ హెల్త్ కేర్, మెగా మేళా - 2026, జాయిన్ నౌ విత్ వన్ ఆఫ్ ఇండియా లార్గెస్ట్ స్టాండ్ -అలోన్ హెల్త్ ఇన్సూరెన్సు కంపెనీస్, కేర్ హెల్త్ ఇన్సూరెన్సు, కొండా రవీందర్, సెల్ : 8019906183 జాయిన్ విన్నింగ్ టీం, రిజిస్ట్రేషన్ స్టార్ట్స్ ఫ్రొమ్ :12-03-2026 టూ 18-03-2026, డేట్ : 22-03-2026, విన్యూ : డాల్ఫిన్ హోటల్, నియర్ ఎల్లమ్మ టెంపుల్, భువననగిరి, యాదాద్రి భువనగిరి డిస్టిక్.

# శ్రీ లక్ష్మీనారాయణ స్వామిని దర్శించుకున్న క్యామ మల్లేష్



జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:

బీబీనగర్ మండలంలోని వెంకిర్యాల గ్రామంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాల్లో భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ పాల్గొన్నారు. లఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా గౌరెల కాపరుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, మాజీ వైస్ ఎంపీపీ లింగయ్య గౌడ్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చింతల నాగలక్ష్మి లక్ష్మీనారాయణ, గ్రామ ఉప సర్పంచ్ జిలకపల్లి లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్, బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నాగేష్, రాష్ట్ర గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుండబోయిన అయోధ్య యాదవ్, నాయకులు యాకరి యాదగిరి, జగన్, లఅజయ్, సిల్వేరు భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాంధ్ర టాక్స్ కలెక్షన్ పై రివ్యూ మీటింగ్ . డి గబ్రు నాయక్




**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 13**

శుక్రవారం ఉదయం 11 గంటలకి మాచర్ల మండలం మీటింగ్ హాల్ నందు జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు మాచర్ల మండల స్పెషల్ ఆఫీసర్ డి గబ్రు నాయక్ వారి అధ్యక్షతన అక్షరాంధ్ర మరియు టాక్స్ కలెక్షన్ పై రివ్యూ మీటింగ్ జరిగింది అక్షర ఆంధ్ర ప్రదేశ్ కి సంబంధించి ఈ నెల 15వ తేదీ ఆదివారం అభ్యాసకులకు ఫైనల్ పరీక్షలు నిర్వహించుటకు గాను తగిన సూచనలు ఇవ్వడమైనది మాచర్ల మండలంలో మొత్తం 2422 అభ్యాసకులకు పరీక్షలు నిర్వహించబడును ఈ పరీక్షలకి అందరూ అభ్యాసకులు హాజరు కావాలని ప్రత్యేక అధికారి గబ్రు నాయక్ తెలియజేశారు అదే విధంగా అక్షర ఆంధ్రకు సంబంధించి ఏ గ్రామానికి ఎక్కడ సెంటరు అలాగే ఇన్విజిలేటర్సు మొదలగు వివరాలను ఎంపీడీవో వివరించడమైనది అన్ని గ్రామపంచాయతీ లలో టాక్స్ కలెక్షన్ పూర్తి చేయాలని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్స్ మరియు వెలుగు వివోఏలు పూర్తిస్థాయిలో పనిచేయాలని డిప్యూటీ ఎంపీడీవో గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామపంచాయతీల ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్స్ వెలుగు వివోఏలు పంచాయతీ కార్యదర్శులు వెలుగు సీసీలు ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్స్ వెలుగు ఏపిఎం మంత్రు నాయక్ ఉపాధి హామీఎపిఓ నాగశ్రీనివాస్ డిప్యూటీ ఎంపీడీవో కోటేశ్వరరావుఎంపీడీవోఫణికుమార్ నాయక్ పాల్గొన్నారు

## న్యాయవాదుల నమ్మకానికి ప్రతిరూపం 4వసారి రాష్ట్ర బార్ కౌన్సిల్‌లో ఘన విజయం సాధించిన ఆలూరి రామిరెడ్డి




**జనసముద్రం అనంతపురం అర్బన్ 13**

రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడిగా ప్రముఖ న్యాయవాది ,విజయనగర న్యాయ కళాశాల ఛైర్మెన్ ఆలూరు రామిరెడ్డి మరోసారి ఘన విజయాన్ని సొంతం చేసుకున్నారు. న్యాయవాదుల అపార విశ్వాసం, మద్దతుతో వరుసగా నాలుగోసారి విజయం సాధించడం న్యాయవాదుల వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

ఎన్నికల పోటీలో భారీగా పోటీ ఉన్నప్పటికీ రామిరెడ్డి 1409 ఓట్లను సాధించి స్పష్టమైన ఆధిక్యంతో గెలుపొందారు.

న్యాయవాదుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, వారి హక్కుల కోసం ముందుండి నిలబడే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది.

న్యాయవాదుల సంక్షేమం, కోర్టు వసతుల మెరుగుదల, యువ న్యాయవాదుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలుచేపట్టినఆయనపైన్యాయవాదుల విశ్వాసమే ఈ విజయానికి కారణమని సహచరులు పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే దిశగా మరింత కృషి చేస్తానని రామిరెడ్డి స్పష్టం చేశారు. ఆయన విజయం నేపథ్యంలో జిల్లా సహచర న్యాయవాదులు ఇంకా విజయనగర న్యాయ కళాశాల విద్యార్థులు ఆనందం వ్యక్తశీ చేశారు.

## అన్నదాత సుఖీభవ 3 విడత నిధులు విడుదల చేయడం పట్ల టిడిపి నేతల హర్షం


**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 13:**




అన్నదాత సుఖీభవ 3 వ విడత నిధులు రైతుల ఖాతా ల్లో శుక్రవారం రైతుల ఖాతాల్లో జమ చేసినందుకు ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ మైనార్టీ అధ్యక్షుడు ఎస్. గఫార్ రెహమాన్ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు వి. నరసింహులు హర్షం వ్యక్తంచేశారు .

కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలను సమ న్యాయం చేస్తుందనివారు తెలిపారు. 46 . 85 లక్షల మందికి ఒక్కో రైతుకు 6 వేల రూపాయలు చొప్పున ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. మూడో విడతలో 2,676 కోట్ల రూపాయలు మూడో విడతలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఖాతాల్లో జమ చేస్తుందన్నారు.

## చిత్తూరు గవర్నమెంట్ హాస్పిటల్లో అగ్ని ప్రమాదం




**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 13 మార్చి :-**

చిత్తూరు గవర్నమెంట్ హాస్పిటల్లో అగ్నిప్రమాదం జరిగింది.హాస్పిటల్‌సమీపంలోపాడైపోయినఅంబులెన్సు లు పార్కింగ్ చేశారు.

వాటిలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.

సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితి ని అదుపులోకి తీసుకువస్తున్నారు

## ఒంటిమిట్ట బస్టాండ్ ఎస్ బి ఐ ఎటిఎం మూతతో ఇక్కట్లు




**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 13:**

ఒంటిమిట్ట బస్టాండులో ఉన్న ఎస్ బి ఐ ఏటీఎం మూతతో వినియోగదారులు తీవ్ర ఇక్కట్లు గురవుతున్నారు. గత వారం రోజులుగా ఎస్ బి ఐ ఏటీఎం మూతతో వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా ఫోన్ పే ల ద్వారా నగదు లావాదేవీలు ప్రోత్సహించడంలో భాగంగా ఏటీఎంలో నగదు నిలవంచడలేదని ప్రచారం జరుగుతుంది. ఫోన్ పేల ద్వారా నగదు లావాదేవీలు నిర్వహించడం ద్వారా ఆదాయపన్ను శాఖ ద్వారా ప్రభుత్వాలకు ఆదాయం వస్తుందని

ఏటీఎంలో నగదు నింపడం లేదని ప్రచారం జరుగుతుంది కానీ చదువురాని వారు వృద్ధులు ఫోన్ పేలు వాడడం చేతకాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఒంటిమిట్ట బస్టాండ్ ఎస్ బి ఐ ఏటీఎం ద్వారా ఎక్కువగా మండల వ్యాప్తంగా ప్రజలు డ్రా చేసుకుంటారు. గత వారం రోజులుగా స్టేట్ బ్యాంక్ పేటియం పనిచేయకపోవడంతో వినియోగదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మార్చి నెల వరకు బ్యాంకుల ఆర్థిక లావాదేవీల సమయంతో ఏటీఎంలో నగదు ఉంచడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా బస్టాండ్ లోని స్టేట్ బ్యాంక్ ఎటిఎంలో నగదు ఉంచాలని ప్రజలు కోరుతున్నారు

## శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా కత్తి జ్యోతి బాబు నియామకం




**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 13;**

శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా గురజాల పట్టణానికి చెందిన కత్తి జ్యోతిబాబు ను నియమించినట్లు శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు తెలిపారు.

మాచర్ల లోని సంఘ కార్యాలయం నందు శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో జ్యోతి బాబు ను ఏకగ్రీవంగా నియమించారు.

ఈ సందర్భంగా జ్యోతి బాబు మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి నాకు రాష్ట్ర కార్యదర్శి పదవి ఇచ్చినందుకు అధ్యక్షులు గురజాల అప్పారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి రావడానికి సహకరించిన కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ పేద కులాల హక్కుల కోసం వారి అభ్యున్నతి కోసం పనిచేస్తానని ఆయన అన్నారు. కత్తి జ్యోతిబాబు కు ఈ పదవి రావటంపై పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్, దళిత సీనియర్ నాయకులు పరిమళ్ళ రాజారావు, బీసీ నవ చైతన్య వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి ఈశ్వరయ్య హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల పై అధికారులతో సమీక్ష సమావేశం.

### జూలకంటి బ్రహ్మానంద రెడ్డి





**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 13.**

పల్నాడు జిల్లా మాచర్లలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం తిరునాళ్ల ఏర్పాట్లపై నిర్వహించిన అధికారుల సమీక్ష సమావేశంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పలు కీలక సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 13వ శతాబ్దంలో పునర్నిర్మించబడిన ఈ దేవాలయం ఎంతో గొప్ప చరిత్ర కలిగినదని, మినీ మహాభారతం జరిగిన ప్రాంతంగా కూడా ఇది గుర్తింపు పొందిందని తెలిపారు. అయితే ఇంత చారిత్రాత్మక ప్రాముఖ్యత ఉన్న దేవస్థానం ఇప్పటివరకు సరైన రిపేర్లు కూడా పొందకపోవడం బాధాకరమని అన్నారు.

ఈ చారిత్రాత్మక సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సూచించారు.

రాబోయే శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 7వ తేదీన జరిగే రథోత్సవం ఎంతో ముఖ్యమైనదని, ఆ రోజు గ్రామ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి రథోత్సవాన్ని దర్శించుకుంటారని చెప్పారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు.

అలాగే తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు స్వచ్ఛందంగా సేవాదళాలను ఏర్పాటు చేసి భక్తులకు సేవ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రథోత్సవం జరిగే మార్గంలో ఎక్కడా కూడా అంగళ్ళు, ఆక్రమణలు అనుమతించవద్దని, అది ఏ పార్టీ లేదా మతానికి చెందిన వారైనా సరే అధికారులు కఠినంగా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

రథోత్సవం జరిగే బజార్ ప్రాంతంలో భవనాలపైకి ప్రజలు ఎక్కి చూడడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. అలాగే రథానికి దగ్గరగా గొలుసులు పట్టకుండా కొంత దూరం నుంచే పట్టుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని, ఎవరైనా జారి పడితే ప్రమాదం నివారించేందుకు ఇది అవసరమని చెప్పారు.

రథోత్సవం జరిగే ప్రాంతానికి సమీపంలో వెంటిలేటర్ సౌకర్యం ఉన్న అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని, అదనంగా మరో అంబులెన్స్‌ను సెంటర్‌లో సిద్ధంగా ఉంచాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినా లైటింగ్ సమస్య రాకుండా జనరేటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మున్సిపల్ సిబ్బందిని నియమించి విద్యుత్ వ్యవస్థపై పర్యవేక్షణ ఉండాలని చెప్పారు.

మున్సిపాలిటీ ద్వారా మైకింగ్ ఏర్పాటు చేసి భక్తులకు జాగ్రత్తలు తెలియజేయాలని, ముఖ్యంగా బంగారు నగలు ధరించి రావద్దని స్పష్టంగా ప్రకటించాలని సూచించారు. మాచర్లలో ఒక్క సంఘటన కూడా జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా ఘటన జరిగితే సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు.

## జన్మనివ్వడమే కాదు.. స్త్రీ జగత్తే నడిపించగలరు..!

- -పురుషులకు సమానంగా దీటుగా రాణిస్తూ.
- -సరికొత్త ఆవిష్కరణలు గావిస్తూ ముందుకు.
- -స్త్రీలేకపోతే సృష్టిలో జీవం లేదు.
- -స్త్రీలేకపోతే జననం, గమనం లేదు.
- -కన్నుల పండువగా మహిళా దినోత్సవం వేడుకలు.
- -నాబార్డ్ డిడిఎం ,అనురాధకు ఘన సన్మానం...




**కుందుర్పి, మార్చి, 13, జనసముద్రం న్యూస్:**

సమాజంలో స్త్రీలు లేదా మహిళలు జన్మనివ్వడమే కాదు, జగత్తుని నడిపించగలమని ఆశక్తి వారికి కలదని మహిళలు నేడు నిరూపిస్తున్నారని,

అనంతపురం ,నాబార్డ్ ప్రాజెక్టు డిడిఎం అనూరాధ పేర్కొన్నారు. గురువారం ఆర్డిటి అనుబంధ సంస్థ ఎకాలజీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక ఆర్డిటి దివంగత,పాదర పెర్రర్ కళ్యాణ మండపంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వేడుకలను విశేష మహిళలు నడమ అత్యంత కన్నుల పండువగా నిర్వహించారు. తొలత మహిళలు, అంతర్జాతీయ మహిళా దినోత్సవం వర్ధిల్లాలి, స్త్రీ శక్తి విజయానికి మార్గం, మహిళా సాధికారత సమాజ వికాసం కోసం, మహిళలపై జరిగే హింసను ప్రతిఘటిద్దాం, మహిళలు ఐక్యత వర్ధిల్లాలి, అంటూ ప్లకార్డులు, బ్యానరులు చేత బూని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ ర్యాలీ ప్రదర్శన ఫాదర్ ఆలయం నుంచి గ్రామ పురవీధుల గుండా రామస్వామి ఆలయం వరకు కొనసాగింది.

అనంతరంపాదర్ కళ్యాణమండపంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాబార్డు డి డి ఎం, అనురాధ, కుందుర్పి ఋషి డిగ్రీ కళాశాల, ప్రిన్సిపాల్, అరుణ, మాజీ సిపిఐ ఎంపీపీ ,పి, గిరిజ,లు విచ్చేసి సమావేశ సభ పై ఆశీనులయ్యారు. అనంతరం వారు మహిళలును ఉద్దేశించి ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రపంచం ఎంత అభివృద్ధి చెందిన మహిళలు సురక్షితంగా, గౌరవంగా బతక లేని సమాజం ఎప్పటికీ వెనకబడినదే అన్నారు. అన్ని రంగాలలోనూ మహిళలు రాణిస్తూ పురుషులకు ఏమాత్రంగా తీసిపోకుండా సరికొత్త ఆవిష్కరణలు చేస్తూ ముందుకు పయనిస్తున్నరని గుర్తు చేశారు. సమాజంలో స్త్రీ లేకపోతే జననం , గమనం లేదని అన్నారు. శ్రీ లేకపోతే సమాజంలో సృష్టి జీవం లేదని స్రి లేకపోతే అసలు సృష్టి లేదని అనే సూక్తి లోనే తెలుస్తుందని వివరించారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఆర్డిటి అనుబంధ సంస్థ ఏకాలాజి సంస్థలో అనేక ఏళ్లుగా గ్రామాలలో ఉత్తమ సేవలను చేరే వేసినందుకు ఆసంస్థ గుర్తించి, లీడర్లకు, ఆదర్శ రైతులకు, కార్యకర్తలకు, శాలువా కప్పి మూమెంట్లో అందించి ఘనంగా సత్కరించారు. అన్నసంతర్పణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రూట్ సెట్ కోఆర్డినేటర్, అనిత, ఆర్ డి టి ,సి ఓ ఓ, మురళి, సి ఓ, రుద్రయ్య, స్థానిక ఎంటియల్, వెంకటేశులు,కారాప్రాజెక్ట్,ఎస్టీవో,రామాంజనేయులు, ఓబుళపతి,వేమనారాయణ,చిన్న రామాంజనేయులు, ఏం, అతావుల్లా, గజ్జప్ప, రామకృష్ణ తిప్పేస్వామి భాస్కర్ రెడ్డి రమేష్ మహిళలు, కార్యకర్తలు, పురుషులు పాల్గొన్నారు.

## పోలవరం నియోజకవర్గంలోని 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు అందజేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి

**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**

పోలవరం నియోజకవర్గంలోని పదవ తరగతి విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనేలా ప్రోత్సహించేందుకు సీబీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పరీక్ష కిట్లను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శుక్రవారం అందజేశారు.

నియోజకవర్గంలోని ఏడు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలు మరియు ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 2,555 మంది పదవ తరగతి విద్యార్థులకు ఈ పరీక్ష కిట్లు పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులకు పరీక్ష కిట్లను అందజేశారు.

అనంతరం నూతిరామన్నపాలెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నేరుగా విద్యార్థులకు పరీక్ష కిట్లను పంపిణీ చేసి వారికి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆశీర్వదించారు.

విద్యార్థులకు అందజేసిన పరీక్ష కిట్లలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్‌లు, షార్పెనర్, జామెంట్రీ బాక్స్ వంటి పరీక్షలకు అవసరమైన అన్ని సామగ్రి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కిట్లు విద్యార్థులకు పరీక్షల సమయంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఉపాధ్యాయులు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పదవ తరగతి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ



ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవడం ద్వారా తమ కుటుంబానికి, సమాజానికి గౌరవం తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యకు అత్యంత ప్రాధాన్యం ఉందని, ప్రతి విద్యార్థి మంచి లక్ష్యాన్ని పెట్టుకొని ముందుకు సాగాలని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం కూడా విద్యార్థుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా ఉన్నత చదువులు చదివి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు.

విద్యార్థులభవిష్యత్తు బాగుండాలంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు సమాజం అందరూ కలిసి వారికి మార్గనిర్దేశం చేయాల్సిన అవసరం ఉందని



ఎమ్మెల్యే పేర్కొన్నారు.

పోలవరం నియోజకవర్గంలోని ప్రతి విద్యార్థి విజయాన్ని సాధించాలని ఆకాంక్షిస్తూ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన శు భాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మంగళగిరి లో జరిగిన క్లస్టర్స్ శిక్షణా కార్యక్రమం లో పాల్గొన్న ఇంఛార్జు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 13:**
మంగళగిరి జాతీయ పార్టీ కార్యాలయాల్లో గురువారం మండల క్లస్టర్ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం క్లస్టర్ ఇన్చార్జ్ రొండి ఆంజినేయులు (ఎంఏ,ఎల్ఎల్ బి), రెంటచింతల మండలం క్లస్టర్ ఇంచార్జ్ సుమంత్ రెడ్డి, మాచర్ల మండలం క్లస్టర్ ఇన్చార్జ్ రామిశెట్టి సైదారావు, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## సెల్ఫ్ గవర్నమెంట్ ప్రోగ్రామ్ లో పాల్గొన్న మెఘావత్ రామకృష్ణ



**జనసముద్రంన్యూస్,పీఏపల్లి మండలం, నల్గొండ జిల్లా, మార్చి 13;**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెల్ఫ్ గవర్నమెంట్ ప్రోగ్రామ్ నల్గొండ జిల్లా పిఏపల్లి మండలం లోని బాలాజీనగర్ తండా ఎంపీపీ స్కూల్లో ఘనంగా నిర్వహించటం జరిగింది.
ఈ కార్యక్రమంలో మెఘావత్ రామకృష్ణ పాల్గొన్నారు.
స్కూల్ విద్యార్థులతో కలిసి ఓ సెల్ఫీ ఫోటో దిగారు.
ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ... పిల్లలు చిన్న తనం నుంచే క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని, గురువులను గౌరవించాలని, తల్లిదండ్రులు పట్ల భక్తి భావంతో ఉండాలని ఆకాంక్షించారు.

## గడప గడపకు సిపిఐ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి : సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు పిలుపు



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా నర్సరావుపేట, మార్చి 13;**
సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి పిలుపుమేరకు గడప గడపకు సిపిఐ ఆధ్వర్యంలో నర్సరావుపేట ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ లో విరాళాలు స్వీకరించడం జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ బస్టాండ్ సెంటర్లో సిపిఐ ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ కార్యవర్గ సభ్యులు కోయ శ్రీనివాస్, సిహెచ్. నాగేశ్వరావు, దుగ్గి బ్రహ్మయ్య, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ముప్పాళ్ళ కోటేశ్వరరావు, డిపో కార్యదర్శి చందు, బ్రహ్మయ్య, సుబ్బారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీర్నేడి కోటయ్య దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న యాగంటి




**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, మార్చి 13;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని రచ్చుమల్లపాడు గ్రామానికి చెందిన ప్రజానాడి యూట్యూబ్ ఛానల్ సీఈఓ బీర్నేడి శ్రీనివాసరావు తండ్రి బిర్నేడి కోటయ్య దశదిన కర్మ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జున రావు పాల్గొన్నారు. ఆయన తోపాటు టీడీపీ సీనియర్ నాయకులు తిక్కా కొండలు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనటం జరిగింది.

## మంత్రులను కలిసిన ఒంటిమిట్ట మండల టిడిపి నాయకులు, సమస్యలు పరిష్కరిస్తామని మంత్రుల హామీ - రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా



**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్' 13:**
శుక్రవారం జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశానంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయము లో మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ ని ఒంటిమిట్ట మండలం టిడిపి సీనియర్ నాయకుడు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అంతకుమునుపు రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని ఒంటిమిట్ట మండల టిడిపి నాయకులు కలిసి పలు సమస్యల గురించి మంత్రికి వివరించడం జరిగింది. ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నిక సందర్భంగా ఒంటిమిట్ట మండలంలో ప్రజలకు నాయకులకు ఇచ్చిన వాగ్దానాలను మేరకు ఆయా గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తూనే ఉన్నానని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలపడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకుడు టిడిపి రాష్ట్ర వైద్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గాదే శివకుమార్ ,డాక్టర్ శ్రీధర్, ఒంటిమిట్ట గ్రామపంచాయతీ యువ నాయకుడు మఠంరాజు కూడా పాల్గొనడం జరిగింది.

## విద్యార్థి భవిష్యత్తుకు అండగా నిలిచిన :-ఎమ్మెల్యే మద్దిపాటి.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 13 ద్వారకాతిరుమల.**
ద్వారకాతిరుమల మండలం సి.హెచ్. పోతేపల్లి గ్రామానికి చెందిన బక్క తరుణ్ విష్ణు కుమార్ అనే నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థి జీవితం ఎంతో విషాదకరం. చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయి, ఎంతో కష్టపడి పెంచిన తల్లిని కూడా ఇటీవల కోల్పోయాడు. తల్లిదండ్రులు లేని ఆ బాలుడు చదువు కొనసాగించడం చాలా కష్టంగా మారింది. ఇది తెలుసుకున్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు , అతని భవిష్యత్తు ఆగిపోకూడదని భావించి, తన సొంత నిధులతో కాలేజ్ ఫీజు చెల్లించి, చదువుకు ఎంతో అవసరమైన లాప్టాప్‌ను శుక్రవారం బహుకరించారు.
ఒక అనాథ విద్యార్థికి అండగా నిలిచి, అతని భవిష్యత్తుకు వెలుగునిచ్చిన ఈ సహాయం నిజంగా మనసును తాకే విషయం.ఇలాంటి మంచి మనసు ఉన్న నాయకుడు ఈ నియోజవర్గంలో ఉండటం నిజంగా గర్వకారణమని ప్రజలు హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## నేటి నుంచి చిన్న వెంకన్న ఆలయంలో సాయంకాలార్చన సమయంలో మార్పు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 13 ద్వారకాతిరుమల.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సాయంకాలర్చన సమయాన్ని మార్పు చేస్తున్నట్లు ఆలయ ఈవో ఎర్రంశెట్టి భద్రాజి తెలిపారు . ప్రస్తుతం సాయంకాలార్చన సమయం సాయంత్రం 5:00 గంటలకు నుండి 6:30 వరకు నిర్వహిస్తారు. అయితే నేటి నుంచి సూర్యాస్తమయ కాల మార్పు అనుసరించి సాయం కాలార్చన సమయం సాయంత్రం 5:30 నుంచి 7:00 గంటల వరకు మార్పు చేశామన్నారు. నేటి నుంచి అనగా శనివారం నుంచి సాయంత్రం 5:30 నుంచి 7:00 గంటల వరకు స్వామివారి దర్శనము ఉండదని భక్తులు గమనించగలరని ఈవో తెలిపారు.

## పాడేరు ఐ.టీడిఏ లోలి జరిగిన స్పందన కార్యక్రమం లో బీజేపీ (జనతా వారధి) జిల్లా టీం సభ్యులు డి. అర్. ఓ కి గిరిజన గ్రామాల్లో వున్నా మంచి నీటి సమస్యలపై వినతిపత్రం

**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరితేది 13**
అల్లూరి జిల్లా పాడేరు జిల్లా లో ఉన్నటువంటి గిరిజన గ్రామాలలో తాగు నీటి సమస్యలు తీర్చాలి అని వినతి పత్రం జనతా వారధి సభ్యులు మినుములగోపాలపాత్రుడు.కుడుములవెంకటరమణ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెనుమాక రవి మాట్లాడుతూ ఈమధ్య కాలం కొన్ని గ్రామాలలో పర్యటన సందర్భంగా అక్కడ గ్రామ ప్రజలు మంచి నీటి సమస్యలు వున్నాయి అని ఆవేదన వ్యక్తం చేసిన సందర్భలు చాలా వున్నాయి వివరించారు
కలుషిత తాగునీటి కారణంగా వ్యాధుల వ్యాప్తి పెరుగుతున్న నేపథ్యంలో తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు
భారతీయ జనతా పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం జనతా వారధి ద్వారా గ్రామాలు నగరాల్లో పర్యటనలు చేయగా త్రాగు నీరు ద్వారా వ్యాధుల వ్యాప్తి పై ప్రజల నుంచి ఆందోళన కనిపిస్తుంది. ప్రజలు పెద్దఎత్తున ఆవేదన చెందు తున్నారు
అధికారిక నివేదికలు మరియు ఆరోగ్య శాఖ సమాచారం ప్రకారం 2019 నుంచు 2024 వరకు కలుషితం త్రాగు నీరు ద్వారా వచ్చే వ్యాధుల పెరగడమే కాకుండా కనీస జాగ్రత్తలు తీసుకో లేదు. 2024 సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా నీటి ద్వారా వ్యాధి వ్యాప్తి ఘటనలు సుమారు 59 వరకు నమోదయ్యాయి. 2025 సంవత్సరంలో ఇటువంటి ఘటనలు 21 నమోదు అయ్యాయి, వీటిలో వందలాది మంది అనారోగ్యం పాలయ్యారు
మరియు కొన్ని మరణాలు కూడా నమోదయ్యాయి. 2026 సంవత్సరంలో కూడా ఇప్పటికే కొన్ని జిల్లాల్లో ఇటువంటి ఘటనలు నమోదవుతున్నాయి, ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో ఇటీవల పెద్దఎత్తున డయేరియా వ్యాప్తి జరిగింది. ఈ ఘటనలో 70 నుంచి 100 మందికి పైగా ఆసుపత్రిలో చేరారు. ఒక మరణం నమోదైంది. సుమారు 20 జిల్లాల్లో త్రాగునీరు ద్వారా వ్యాధులు గుర్తించబడ్డాయి. అంతే కాదు అధికారిక ఘనాంకాలలో 10% మాత్రమే నమోదవుతున్నాయి. త్రాగునీటి ద్వారా వచ్చే వ్యాధిని ఎదుర్కున్న వ్యక్తిగత ఘటనలు నమోదు అవ్వడం



లేదు
ఇలాంటి ఘటనలు ప్రధానంగా ఈ క్రింది కారణాల వల్ల జరుగుతున్నట్లు కనిపిస్తోంది అని మా బిజెపి నాయకుల " జనతా వారధి" పర్యటనలలో గమనించాము
**పట్టణాలు మరియు గ్రామాల్లో శుభ్రం చేయని ఓవర్ హెడ్ ట్యాంకులు**
**సరైన నియంత్రణ లేకుండా నడుస్తున్న ప్రైవేట్ RO ప్లాంట్లు**
**గ్రామీణ ప్రాంతాల్లో శుద్ధి చేయని బోర్‌వెల్ నీటి వినియోగం**
**గృహాల్లో శుభ్రం చేయని వాటర్ ట్యాంక్ లు మరియు అవగాహన లోపం.**
తాగునీటి భద్రత అనేది ప్రజల ప్రాథమిక హక్కు అని భావించిన కేంద్ర ప్రభుత్వం ఎన్నో నిధులిస్తుంది. ప్రతి గ్రామీణ ఇంటికి ఫంక్షనల్ హౌసేహోల్డ్ టాప్ కనెక్షన్ (ఎఫ్ . ఎచ్.టీసీ ) ద్వారా శుద్ధమైన తాగునీరు అందించడం లక్ష్యంగా జల్ జీవన్ మిషన్, పట్టణ ప్రాంతాల్లో శుద్ధమైన తాగునీటి సరఫరా మరియు డ్రైనేజ్ వ్యవస్థలు మెరుగుపరచడం కోసం అమృత్ 2.శ్రీ , పరిశు భ్రత, డ్రైనేజ్ వ్యవస్థల అభివృద్ధి ద్వారా నీటి కలుషితాన్ని తగ్గించడం ధ్యేయంగా స్వచ్ఛ భరత్ మిషన్ , భూగర్భ జలాల నిర్వహణ మరియు నీటి వనరుల సంరక్షణ కోసం అటల్ భూ జల్ యోజన, తదితర పథకాలతో నేరుగా ఆర్థిక సహాయం, నీటి సరఫరా, ప్రాజెక్టులకు నిధులు , నీటి నాణ్యత పరీక్ష ల్యాబ్‌లు, నీటి శుద్ధి ప్లాంట్లు నిర్మాణం, టెక్నికల్ మార్గదర్శకాలను కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తున్నది.
ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఇటువంటి గొప్ప కార్యక్రమాలు అమలు చేస్తు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికీ, కొంతమంది అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ ఘటనలు జరుగుతున్నాయి. కలుషిత త్రాగునీరు వ్యాధులు వ్యాపించడం లో పై స్థాయి అధికారుల జవాబుదారీతనం లేకపోవడం మరియు క్రింది స్థాయి అధికారుల నిర్లక్ష్యం, నిర్లిప్తత కనిపిస్తున్నది.
కాబట్టి ఈ సమస్యను అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని తక్షణ చర్యలు చేపట్టడం అవసరం.
అందువల్ల రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ క్రింది చర్యలు తక్షణమే చేపట్టాలని వినమ్రంగా కోరుతున్నాము
రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తాగునీటి నాణ్యతపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి.
పాత మరియు లీకేజీ ఉన్న పైపులైన్లను తక్షణమే మరమ్మతు చేయాలి లేదా మార్చాలి.
అన్ని పట్టణాలు మరియు గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంకుల శుభ్రతను నియమితంగా నిర్వహించే విధానం అమలు చేయాలి.
రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ అర్. ఓ.ప్లాంట్లపై కఠిన తనిఖీలు చేసి నాణ్యత ప్రమాణాలు అమలు చేయాలి.
గ్రామీణ ప్రాంతాల్లో సురక్షిత తాగునీటి సరఫరా కోసం ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలి.
ప్రతి జిల్లాలో నీటి శుద్ధి మరియు అవగాహన కార్యక్రమాలను యుద్ధప్రాతిపదికన నిర్వహించాలి.
ప్రజలకు తాగునీటి భద్రతపై ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.
ఎండాకాలం దృష్టిలో పెట్టుకుని నీటి శుద్ధి కార్యక్రమాలు చేపట్టాలి. నీరు తగ్గిపోవడంతో మలినాలు ఎక్కువగా చేరే అవకాశం ఉంటుంది. తర్వాత వర్షాల సమయానికి త్రాగు నీరు వలన వచ్చే వ్యాధులు మరింత పెరుగుతాయి
రాష్ట్ర ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి లిరాష్ట్రవ్యాప్తంగా నీటి శు ద్ధి కార్యక్రమాన్ని యుద్ధప్రాతిపదికన అమలు చేయాలిలిఅని డిమాండ్ చేస్తూ స్పందనలో, డి. అర్. ఓ కి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు

## గ్యాస్, ఆయిల్ కొరత పై..!! అపోహాలు వద్దు..!! ఆర్డీఓ రామ్మోహన్

**- గృహనీలు గ్యాస్ నిల్వ ఉండగానే, బుకింగులకు పాల్పడవద్దు..!!**
**- 17,962 మెట్రిక్ టన్నులు ఎల్పిజి నిలువలు అందుబాటులో ఉన్నాయి..!**
**- ముందు తరహా మాదిరే బుక్ చేసుకున్న 2 నుండి5 రోజుల్లో సిలిండర్ కస్టమర్లకు అందేలా, గృహినీలకు మొదటి ప్రాధాన్యత ఇస్తాం..!!**
**- అత్యవసర రంగాల కు కూడా. గ్యాస్ సరఫరా నిరంతరాయంగా కొనసాగుతుంది, ప్రజలు ఆందోళన చెందవద్దు..!!**

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్**
**మార్చ్ 13 జన సముద్రం న్యూస్**
తిరుపతి జిల్ల రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు పట్టణంలో రిషిత ఇండియన్ గ్యాస్ గూడం ఆర్డిఓ రామ్మోహన్ రైల్వే కోడూరు



ఎమ్మార్వో అమర్నాథ్ మరియు ఆర్ఐ, సిబ్బంది పాల్గొని పరిశీలించడం జరిగింది రైల్వే కోడూరులో రిషిక ఇండియన్ గ్యాస్ కనెక్షన్స్ దాదాపుగా 23,000 పైచిలుక ఉన్నట్టుగా తెలపడం జరిగినది. ఇప్పటివరకు గృహనీలకు గాని ,కమర్షియల్ కు గాని నిరంతరాయంగా తగు సమయములో అందుబాటులో అందించడం జరుగుతుంది.
ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధం వలన మనకు గ్యాస్ మరియు ఆయిల్ కొరత ఏర్పడుతుందని.. కొంతమంది అపోహాలు వెల్లడించడంతో ప్రజలు ఆందోళన చెంది గ్యాస్ అయిపోక ముందుగానే గ్యాస్ ను బుక్ చేసుకోవడం జరుగుతుంది.. అలా ఎవరు అపోహాలు చెందవద్దు మనకు సరిపోయే విధంగా గ్యాస్ మరియు ఆయిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయి అంతేకాక ఎవరికైనా గ్యాస్ అందుబాటులో లేదని తెలిసినా ఏ కంపెనీ వారైనా బుక్ చేసుకున్నప్పుడు తగు సమయంలో మన ఇంటి వద్దకు గ్యాస్ రాకపోయినా తిరుపతి జిల్లా గృహనీలు ఈ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్:- 7032157040 కి ఫోన్ చేసి తెలపవలసిందిగా ఆర్డీవోమరియుఎమ్మార్వోతెలియజేయడం జరిగినది..
.

## గ్రామల పరిశుభ్రతకు పంచాయతీలకు మూడు చక్రాల తొట్టి రిక్షాలు డస్ట్‌బిన్‌ల పంపిణీ

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, మార్చి:13**
తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు తేతలి సుమ సూర్య చంద్ర నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీలకు మూడు చక్రాల తొట్టి రిక్షాలు మరియు డస్ట్‌బిన్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో చెత్త సేకరణను సమర్థవంతంగా నిర్వహించి పరిశు భ్రతనుకాపాడేందుకు ఈ సామగ్రిని పంచాయతీలకు అందజేశారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలను స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పంచాయతీ స్థాయిలో చెత్తను సకాలంలో సేకరించి, సరైన విధంగా



నిర్వహిస్తే గ్రామాల్లో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొంటుందని తెలిపారు. ప్రభుత్వం గ్రామాభివృద్ధి మరియు పారిశుధ్యానికి ప్రాధాన్యం ఇస్తూ వివిధ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
గ్రామాల్లో చెత్త నిర్వహణకు సానిటరీ సిబ్బంది కీలక పాత్రపోషిస్తున్నారని,వారికి ప్రజలు సహకరించాలని కూడా కోరారు. పంచాయతీ పరిధిలో పరిశుభ్రతపై అవగాహనపెంపొందించేందుకుఇలాంటికార్యక్రమా లు మరింత ఉపయోగపడతాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషనల్ డైరెక్టర్ బీర వేణమ్మ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (జీఎస్‌డబ్ల్యూఎస్), మండల పరిపాలన అధికారి, పంచాయతీ కార్యదర్శులు, కూటమి నాయకులు సానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీతానగరంలో 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల, రూడా చైర్మన్ బొడ్డు

**తూర్పుగోదావరి / సీతానగరం /**
**మార్చి 13/ జనసముద్రం న్యూస్ :**
మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకాలను ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మరియు రూడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి కలసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు సుభిక్షంగా ఉండాలని అని, అన్నదాత ఆనందంగా ఉండాలని ఇచ్చిన హామీ ప్రకారం మూడు దఫాలుగా రైతులకు 20వేల రూపాయలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ పథకం ద్వారా



మండలానికి సంబంధించి పీఎం కిసాన్ 21 విడత విడుదల 2వేల రూపాయలు చొప్పున 1.22 కోట్ల రూపాయలు, అన్నదాత సుఖీభవ రెండవ విడతగా 5వేల రూపాయలు చొప్పున 2.74 కోట్ల రూపాయలు, మొత్తం 3.96 కోట్ల రూపాయలు విడుదల చేయాగా 6848 మంది రైతులు లబ్ధి చేకూరింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎస్. భాస్కర్ రెడ్డి, ఎమ్మార్వో అంకం శ్రీనివాస్, ఎంపీడీవో భారతి, ఎడి డి. శ్రీనివాస్, సీతానగరం ఏవో గౌరీదేవి, కోరుకొండ ఏవో డి. రామ తులసి, రాజానగరం ఏవో కళ్యాణ్ సూర్య కుమార్, రాపాక వెంకటలక్ష్మి, గెద్దం తిమ్మారావు, మట్ట వెంకటేశ్వరావు, కారిచర్ల విజయ శంకర్, వలవల రాజా, మట్టాడి వెంకటరమణ, మద్దాల కొండలరావు, మద్దాల యేసు పాదం, సొసైటీ చైర్మన్ లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ నగర్ వాసుల తాగునీటి కష్టాల తీర్చిన మంత్రి మండిపల్లి
## ముందుండి సమస్యను పరిష్కరించిన షఫీ నాయక్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చి 13**

లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలోని బాలాజీ నగర్ కాలనీవాసులు గత కొన్ని రోజులుగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించింది. కాలనీలో తాగునీటి సరఫరా చేసే బోర్ మోటార్ ఒక్కసారిగా కాలిపోవడంతో, ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తాగునీరు లేక, నిత్యవసర పనులకు నీరు దొరక్క కాలనీ వాసులు పడుతున్న అవస్థలను గుర్తించిన స్థానికులు

ఈ విషయాన్ని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్.ఎం.డి. షఫీ నాయక్ దృష్టికి తీసుకువెళ్లారు.

ప్రజల విన్నపంపై తక్షణమే స్పందించిన షఫీ నాయక్, ఈ సమస్య తీవ్రతను రాష్ట్ర మంత్రి



మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి వివరించారు. ప్రజల ఇబ్బందుల పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి, ఏ ఒక్కరికీ తాగునీటి కష్టం రాకూడదని, తక్షణమే కాలనీలో కొత్త మోటార్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

యుద్ధ ప్రాతిపదికన మోటార్ ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డ్ చైర్మన్ షఫీ నాయక్ వ్యక్తిగత పర్యవేక్షణలో యుద్ధ ప్రాతిపదికన కొత్త బోర్ మోటార్‌ను తెప్పించి బాలాజీ నగర్ లో అమర్చారు. మోటార్‌బిగించి,నీటిసరఫరాను పునరుద్ధరించడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తమ సమస్యను విన్న వెంటనే స్పందించి, నీటి కష్టాల నుంచి గట్టెక్కించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ షఫీ నాయక్ కి బాలాజీ నగర్ కాలనీ వాసులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

"ప్రజల కష్టాలను గుర్తించి వెంటనే పరిష్కరించే నాయకులు ఉన్నందుకు సంతోషంగా ఉందని" స్థానికులు కొనియాడారు.

# అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం మూడో విడత చెక్కుల పంపిణీ

**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**

అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకంలో భాగంగా మూడో విడత నిధులను పోలవరం నియోజకవర్గం పరిధిలోని ఏడు మండలాలకు చెందిన రైతులకు మొత్తం 19 కోట్ల 40 లక్షల రూపాయల విలువైన చెక్కులను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందుతున్నదని పేర్కొన్నారు.

అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు తోడ్పాటుగా నిలుస్తూ అన్నదాత సుఖీభవ వంటి కార్యక్రమాల ద్వారా రైతుల అభివృద్ధికి కట్టుబడి



ఉందన్నారు.

పోలవరం నియోజకవర్గంలోని ప్రతి రైతుకు ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా తాను కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి మంచి దిగుబడులు సాధించాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో టైకర్ చైర్మన్ బోరాగం



శ్రీనివాసులు, అగ్రికల్చర్ ఏడి బుచ్చిబాబు, ఏవోలు పోసే రావు బాలాజీ, బీజేపీ గిరిజన మోర్చా నాయకురాలు బొరగం వెంకటలక్ష్మి, జనసేన మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని, టీడీపీ అధ్యక్షుడు మంగిన కొండ, ఐటీ వింగ్ కోఆర్డినేటర్ ఏ.వి, ఏ.ఎం.సి డైరెక్టర్ స్వాతి, కూటమి నాయకులు కరిబెండి నాగరాజు, పాదం ప్రసాద్, చీకట్ల సాయి, తెలగం శెట్టి రాంప్రసాద్, సీత, కొణతాల ప్రసాద్ తదితరకూటమినాయకులు,అధికారులుపాల్గొన్నారు.

# దేవరకొండలో ఏప్రిల్ 4న జరగనున్న.ఐ ఎన్ టియూ సి.సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించిన :దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**జనసముద్రం న్యూస్ మర్చి 13.దేవరకొండ. జిల్లా నల్గొండ**

దేవరకొండ నియోజకవర్గంలో ఏప్రిల్ నెల 04వ తేదీన జరగనున్న.ఐ ఎన్ టి యూ సి. కార్మిక సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం .ఐ ఎన్ టి యూ సి. ఎప్పటికప్పుడు పోరాటం చేస్తూ కార్మిక వర్గానికి అండగా నిలుస్తుందని తెలిపారు.

ఈ సదస్సులో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అమలవుతున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం ప్రభుత్వం నిర్వీర్యం చేయనీయకుండా నిరంతరం కొనసాగించడం, అలాగే పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీ పథకాన్ని విస్తరించి అమలు చేయాలని డిమాండ్ చేయడం, కార్మికుల



సంక్షేమానికి సంబంధించిన వివిధ సమస్యలు, హక్కులు, సంక్షేమ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించనున్నట్లు తెలిపారు.

కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు, వారికి భద్రత మరియు ఉపాధి అవకాశాలు పెంచేందుకు.ఐ ఎన్ టి యూ సి. ముందుంటుందని ఆయన పేర్కొన్నారు.

దేవరకొండ.నియోజకవర్గంలోని కార్మికులు,



యువకులు, కార్మిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో ఈ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో.ఐ ఎన్ టి యూ సి.జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న, నియోజకవర్గ అధ్యక్షులు పొట్టేపాక మురళీకృష్ణ, ఇలియాస్ స్థానిక ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలుమరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# చింతపల్లిలో ఘనంగా దావత్-ఏ-ఇఫ్తార్ పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి, మార్చి 13: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**

చింతపల్లి మండల కేంద్రంలో శుక్రవారం దావత్-ఏ-ఇఫ్తార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ ప్రార్థనల్లో పాల్గొని రాష్ట్ర ప్రజలు శాంతి, సౌభాగ్యాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ**

రంజాన్ మాసం త్యాగం, సహనం, దాతృత్వం మరియుసోదరభావాన్ని పెంపొందించే పవిత్రమైన నెల అని పేర్కొన్నారు. ముస్లిం సోదరులు పాటించే



ఉపవాస దీక్ష సమాజానికి ఆత్మ నియంత్రణ, పరస్పర సహకారం వంటి గొప్ప విలువలను తెలియజేస్తుందని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాలను పంపిణీ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని, మైనారిటీల సంక్షేమానికి



అవసరమైన చర్యలు కొనసాగుతాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ భవానీ పవన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగభూషణం, మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనారిటీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు,ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# సూర్యనారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద మజ్జిగ పంపిణి,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి**
**సిరిపురం మధుకర్ మార్చి 13:**

శ్రీ సూర్యనారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆయన తనయుడు కూర్మాచలం మనోజ్ కుమార్ గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనోజ్ కుమార్ తన తండ్రి సూర్యనారాయణ ఆశయ సాధన కోసం సేవా సంస్థను స్థాపించి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కొనియడారు.

మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత వారం రోజులుగా పీజీ, ఎంబీఏ పరిక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థమై మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు.




ఎండ లో దూర ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకుమజ్జిగపంపిణి చేసినందుకు విద్యార్థులు కృతాజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అసోసియేట్ ప్రొఫేసర్స్ గంగయ్య, హరిష్ కుమార్, కుమారస్వామి, గోపాలకృష్ణ, డాక్టర్ రాజయ్య, కళాశాల ఎన్నిసి అధికారిజాడి మహేష్ కుమార్, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ గోవిందమాంబ ఆరాధన



**దొనకొండ మార్చి 13 జన సముద్రం :**

మండల కేంద్రంలో స్థానిక విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ధర్మపత్ని శ్రీ గోవిందమాంబ ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు ఉదయం 6 గంటల నుండి శ్రీ గోవిందమ్మ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వాళ్లకు పంచామృత అభిషేకాలు చేసి ప్రత్యేక అలంకరణ చేసి శ్రీ గోవిందమాంబ వీరబ్రహ్మ అష్టోత్తర శతనామావళి సహస్రనామ అర్చనలు చూర్ణికా స్తోత్రంతో శోడ సోపచార పూజలు నిర్వహించి మహా నైవేద్యం సమర్పించి మంగళ హారతులు ఇచ్చారు వచ్చిన భక్తులకు శ్రీ భైరవానంద స్వామి తీర్థప్రసాదాలు అందజేశారు

# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన మెగా మెడికల్ క్యాంపుకు విశేష స్పందన.



**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్; ఫిబ్రవరితేది13**

అల్లూరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొయ్యూరు మండలంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఈ మెడికల్ క్యాంపులో పి ఆర్ టి యు కొయ్యూరు మండల అధ్యక్షులు వేంపాటి తలుపులు, పి ఆర్ టీ యు జనరల్ సెక్రటరీ పంతులుబాబు మండల ఉపాధ్యాయులు ఇతరులు పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మురళి బాబు మాట్లాడుతూ రక్తదానం ద్వారా మరొకరి ప్రాణం నిలబెట్టిన వారము అవుతామని ఆయన అన్నారు.రక్తదానం చేయడం వల్ల ఎటువంటి ఇబ్బందులు రావని అందరూ రక్తదానం చేయొచ్చని మరొకరి ప్రాణాన్ని కాపాడ వచ్చని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఓ.క్రాంతి కుమార్,రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను వసూలుకు సహకరించాలి:-ఎంపిడిఓ ఖాసిం పీరా





**అర్థవీడు మార్చి 13 (జనసముద్రం న్యూస్)**

గ్రామాల అభివృద్ధికి ఇంటి పన్నులు సకాలంలో చెల్లించేందుకు ప్రజలు సహకరించాలని ఎంపిడిఓ ఖాసిం పీరా అన్నారు. శుక్రవారం మండల మహిళా సమైక్య కార్యాలయంలో నిర్వహించిన అక్షరాంధ్ర, ఇంటి పన్ను వసూలు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల విద్యాభివృద్ధి కోసం అక్షరాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. విఓఎలు, వాలంటీర్లు కలిసి డ్వాక్రా సంఘ సభ్యులకు చదవడం, రాయడం, సంతకం చేయడం, లెక్కలు చూసుకోవడం వంటి ప్రాథమిక అంశాలు నేర్పించాలని సూచించారు. పంచాయతీ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు ప్రధానంగా ఇంటి పన్నుల ద్వారానే సమకూరుతాయని తెలిపారు. గ్రామాల్లో రోడ్లు, వీధి దీపాలు, తాగునీరు, పారిశుద్ధ్య పనులు మెరుగుపరచడానికి ప్రజలు ఇంటి పన్నులు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఏపిఎం రమేష్, సీసీలు గురవయ్య, శారద, అకౌంటెంట్ శ్రీదేవి, విఓఎలు పాల్గొన్నారు.

# పశువులఆరోగ్యం రైతు ఆర్థిక భద్రతకు బలం
## - రామవరంలో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం గోడపత్రిక ఆవిష్కరణ

**జనసముద్రంన్యూస్:అనపర్తి,కర్రిదుర్గారెడ్డి, మార్చి:13**

తూర్పు గోదావరిజిల్లా అనపర్తి మండలం రామవరం గ్రామంలో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకానికి సంబంధించిన గోడ పత్రికను అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పాడి పశువుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. పశువులను వివిధ వ్యాధుల నుంచి రక్షించుకోవడం రైతుల ఆర్థిక స్థిరత్వానికి అవసరమని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత టీకా కార్యక్రమాలనుపశపోషకులుతప్పనిసరిగావినియోగించుకోవాలని సూచించారు.

గాలికుంటు వంటి సీజనల్ వ్యాధుల పట్ల పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలని, పశువులకు సమయానికి



టీకాలు వేయించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు, అనపర్తి మండలం, రామవరం, కుతుకులూరు గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దయచేసి డ్రైనేజీ కాల్వకు పరిష్కారం చూపించండి :
## పాలెపోగు బాబు(జనసేన నాయకుడు)

**జనసముద్రంన్యూస్, కారంపూడి, మార్చి 13;**

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని మాచర్ల వైపు వెళ్ళే రోడ్డు నందు ఎంఈఓ ఆఫీసు ఎదురుగా డ్రైనేజీ బాగా పేరకపోవడం అనేది జరిగింది. డ్రైనేజీ వ్యవస్థ దారి పొడుగున లేకపోవడం వలన అక్కడే దాదాపుగా నాలుగడుగుల లోతులో మురికి కాలువ మురికి పేరుకుపోయింది.

గతంలో డ్రైనేజీ కొరకు తీసినటువంటి దారి పూర్తిగా మూసుకొని పోవడం వల్ల ఈ ఇబ్బంది జరుగుతుంది. రాబోయే రోజుల్లో వర్షాలు పడినప్పుడు ఈ మురికి కాలువలోని నీరు ఎక్కువ అయిపోయి ఆర్ & బి రోడ్డు మీదకు వచ్చి రవాణా కి ఇబ్బంది జరుగుతుంది, ఆర్& బి రోడ్డు కూడా కూడా పాడైపోతుంది.



దయచేసి మండల అధికారులు ఈ సమస్యకు పరిష్కారం చూపాలని, అక్కడ ఉన్న ప్రజలు అందరూ సహకరించాలని కోరుతున్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
## మాట నిలబెట్టుకున్న జననేత సీఎం చంద్రబాబు



**రామాపురం జనసముద్రం న్యూస్ మార్చి 13**

రైతు సంక్షేమం కోరుకునేది చంద్రబాబు నాయుడు అని రామాపురం మండలం టిడిపి అధ్యక్షులు గాలివీటి సురేంద్ర రెడ్డి అన్నారు

శుక్రవారం అన్నదాత సుఖీభవ విడుదల సందర్భంగా చిట్లూరులోని రైతు సేవా కేంద్రంలో అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం విడుదల సందర్భంగా గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగాలను రైతులకు వినిపించి అన్నదాత సుఖీభవ పథకాన్ని గురించి వివరిస్తూ చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీల్లో మాట ఇచ్చిన ప్రకారం ఈ విడతతో మొత్తం కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం కలిపి 20వేల రూపాయలు మూడు విడతలుగా జమ చేయడం జరిగింది

ఒకపక్క రాష్ట్ర అభివృద్ధి కోసం రైతు సంక్షేమం కోసం సంక్షేమ అభివృద్ధి కోసం పాటుపడుతున్న చంద్రబాబు నాయుడు పాలన ను ప్రజలు మెచ్చుకుంటున్నారని 2029 లో కూడా కూటమి ప్రభుత్వం ఏర్పాటు అవుతుందన్నారు

ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జ్ నేరుసుపల్లి సహదేవ రెడ్డి పార్లమెంట్ కార్యనిర్వ కార్యదర్శి వెంకటరమణ నాగిరెడ్డి దేవదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 12, 2026:**

విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడారంగంలో రాణించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.

గురువారం మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల ఆర్.కె. పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథి కొక్కిరాల సురేఖ తో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో, క్రీడా రంగంలో రాణించాలని తెలిపారు. ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదలతో సాధించాలని, ఎంచుకున్న ప్రతి రంగంలో ప్రతిభ కనబరచాలని తెలిపారు.



విద్య భవిష్యత్తుకు బలమైన పునాది అని, ఏ రంగంలోనైనా రాణించడానికి విద్య ఖచ్చితంగా అవసరమని, తెలిపారు. క్రమశిక్షణ, కృషి ఉంటే విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని,

పాఠశాలలు విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితీసే వేదికలుగా నిలవాలని తెలిపారు.



విద్యార్థులు గురువుల మార్గదర్శకత్వంలో లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు.

అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను అతిథులు ఆసక్తిగా వీక్షించి అభినందించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి నిర్ణయం ప్రజల ప్రయోజనం కోసంప్రతి అడుగు దేవరకొండ అభివృద్ధి కోసం: దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**- భవిష్యత్తు తెలంగాణకు బలమైన మానవ వనరులే పునాది**
**- .అందుకే ఉచిత విద్య, ఉచిత వైద్యం**
**- .ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలు**

**జనసముద్రం న్యూస్ మర్చి 13.దేవరకొండ. జిల్లా నల్గొండ**

చందంపేట మండలంలోని మూర్పునూతల, బండమీదితండాలో.ఏంజిఎన్ఆర్ఈజి ఎస్.నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ మూర్పునుంతల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని,లబ్ధిదారులకుశుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.అనంతరం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.చందంపేట మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలలో 85.50 లక్షల రూపాయల వ్యయంతో పీఎం ఎస్ హెచ్ ఆర్ఐ. స్కీం.నిర్మించిన అదనపు తరగతి గదులు మరియు సైన్స్ ప్రయోగశాల & మరమ్మత్తుల పనులకు ప్రారంభించడం చేయడం జరిగింది.మానవత్ తండాలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం గ్రామ మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.గ్రామ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ పనులను ప్రారంభించినట్లు తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని అన్నారు.



ప్రజలకు సౌకర్యవంతమైన రహదారులు ఉండేలా సీసీ రోడ్లు నిర్మించడం ద్వారా గ్రామాల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు.అలాగే గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీ భవనం ద్వారా ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, మానవత్ తండాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచేందుకు తమ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.కుల,

మత,పేద, ధనిక భేదాలు లేని సమానత్వ భావన చిన్ననాటి నుంచే పిల్లల్లో పెంపొందాలన్న లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఒక్కోటి రూ.200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నాం.

ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేద ప్రజల సొంత కలలను నెరవేరుస్తునందుకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధిదారులు ప్రజా ప్రభుత్వం పై



చూపిస్తున్నఆదరణకుకాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడిగా చాలా గర్వ పడుతున్నాను అని అన్నారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన దగ్గర నుంచి నేటి వరకు సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక పథకాలు పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా ప్రజా పాలన అందిస్తుంది అని అన్నారు.

మహిళా ఉన్నతే తెలంగాణ ప్రగతి అనే నినాదంతో ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తున్నది. మహిళల ఆర్థిక సాధికారత, సంక్షేమం, సామాజిక చేయూత, భద్రత, ఉపాధి అవకాశాలు, నైపుణ్య శిక్షణ, ఆరోగ్య పరిరక్షణ కల్పిస్తూ అతివలకు అడుగడుగునా అండగా నిలుస్తున్నది.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, అధికరులు, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కొంగోడు గ్రామంలో గ్రామ సభ

**మెదక్ జిల్లా,ప్రతినిధి,మార్చి13 ( జనసముద్రం న్యూస్ ):**

మెదక్ జిల్లా కొల్చారం మండలం కొంగోడ్ గ్రామం లో గ్రామ పంచాయతీ సెక్రెటరీ సర్పంచ్ దుబ్బ గల్ల స్వామి అధ్యక్షతన గ్రామ సభ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసమావేశం లో సహన సంస్థ ప్రతినిధి సత్యనారాయణ మాట్లాడుతూ సహన సంస్థ అనేది బాలల హక్కుల ను కాపాడాలి భాల్య వివాహాలు చేయరాదు సున్నా నుండి 18 సంవత్సరాల పిల్లలందరు చదువుకోవాలని బడి ఈడూ పిల్లలు బడిలో ఉండాలి. బాల కార్మికులు లేని ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దాలని అలాగే పిల్లలో అంతరించిపోతున్న కలలు కోలాటం ఆటలు జాడకొప్పు భజన తబల కొట్టడం వంటివి పిల్లలో నేర్పించాలని ఈ కళలకు జీవం పోయాలి పిల్లలో బడి అంటే కల్చరల్ ఆక్టివిటీస్ కూడా ఒక మంచి ఉత్సాహం అని సహన సంస్థ సంకల్పం ఈ సంస్థ కార్పెడ్ స్వచ్ఛంద సంస్థ సలహా సూచన తో పనీ చేస్తుంది . అని పరిచయం చేయడం జరిగింది.

భవిష్యత్తులో లో మా గ్రామంలో బాల కార్మికులు లేకుండా డ్రాపౌట్స్ లేకుండా చేస్తామని వచ్చే నెల సమావేశం లో గ్రామం తరుపున తీర్మానం చేస్తామని నిర్ణయించడం జరిగింది.

ఈ సమావేశం లో గ్రామ సర్పంచ్ దుబ్బ గల్ల స్వామి, ఉప్ప సర్పంచ్ సిద్ది రాములు, పంచాయతీ సెక్రెటరీ నాగేష్, పంచాయతీ వార్డ్ మెంబర్లు యన్నారం యాదగిరి, తుపాకుల స్వప్న, మంగలి



లత, అంగన్వాడి టీచర్ మంజుల, జడ్పీహెచ్ఎస్ పాఠశాల హెడ్ మాస్టర్ రమేశ్వర ప్రసాద్, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ జలీల్, బీట్ ఆఫీసర్ నవనీత, గ్రామ ప్రజలు మహేష్ ,కొత్తగోపాల్,సాలె అశోక్ , గంపల సత్యనారాయణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్ మేరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా స్వయం స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

## విద్యార్థులు ఉపాధ్యాయులు, డీఈవో, ఎంఈఓ, ఎమ్మెల్యేలుగా బాధ్యతలు స్వీకరణ

**చింతపల్లి, మార్చి 13: జనసముద్రం న్యూస్ ప్రతినిధి**

చింతపల్లి మండలంలోని కుర్మేడ్ ఎక్స్ రోడ్‌లో గల సెంట్ మేరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శు క్రవారం స్వయం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, డీఈవో, ఎంఈఓ, ఎమ్మెల్యే తదితర పదవులను స్వీకరించి పాఠశాల నిర్వహణలో భాగస్వామ్యమయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు తరగతులను నిర్వహిస్తూ ఉపాధ్యాయుల పాత్రను అనుభవించారు. అలాగే కొంతమంది విద్యార్థులు డీఈవో, ఎంఈఓ, ఎమ్మెల్యేలుగా వ్యవహరిస్తూ పాఠశాల నిర్వహణ, పరిపాలన ఎలా జరుగుతుందో అనుభవాత్మకంగా తెలుసుకున్నారు.

పాఠశాల నిర్వహణలో క్రమశిక్షణ, బాధ్యత, నాయకత్వ లక్షణాల ప్రాముఖ్యతను ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.




ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ విద్యార్థులు

భవిష్యత్తులో మంచి నాయకులుగా ఎదగాలంటే క్రమశిక్షణ,పట్టుదలతోచదువుకోవాలనిసూచించారు. స్వయం స్వపరిపాలన దినోత్సవం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రశాంతపూరీ తండా సర్పంచ్ కేతావత్ శ్రీను ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు




విద్యతో పాటు నాయకత్వ లక్షణాలను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి జాంగిర్ సర్పంచ్ కేతవత్ శ్రీను ఘనంగా శాలువాతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నిమ్మి, బెన్నీ, జ్యోతి, ప్రేమలత, అఖిల , విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇరుగుల్ రెడ్డి, రమణయ్య టిడిపి కార్యకర్తలకు 10 లక్షల ప్రమాద భీమ పంపిణీ

**రామాపురం జనసముద్రం న్యూస్ మార్చి 13**





రామాపురం మండలంలో ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన టిడిపి కార్యకర్తలకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో ఒక్కొక్కరికి ఐదు లక్షలు చొప్పున తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యలయం నుండి ప్రమాద బీమా మంజూరు అయినట్లు టిడిపి మండల అధ్యక్షుడు గాలివీటి సురేందర్ రెడ్డి తెలిపారు. వీటిని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకుడు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి సూచన మేరకు శుక్రవారం టిడిపి మండల అధ్యక్షులు గాలివీటి సురేంద్ర రెడ్డి బాధిత కార్యకర్తల కుటుంబ సభ్యులకు చెక్కులు పంపిణీ చేశారు

. హసనాపురం గ్రామం గొల్లపల్లి కి చెందిన పప్పి రెడ్డి ఇరుగుల్ రెడ్డి కుటుంబానికి మరియు కుమ్మరపల్లి గ్రామశీకుచెందిన కట్టేటి రమణయ్య కుటుంబానికి ఒక్కొక్కరికి ఐదు లక్షలు చెక్కులను పంపిణీ చేసినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు ప్రతి విషయంలో వెన్నంటి ఉండి ఆదుకోవడంలో దేశంలోనే ప్రథమమైన పార్టీ తెలుగుదేశం పార్టీ అని వారు తెలిపారు సభ్యత్వం కార్డు ఉన్నందువల్ల వీరికి ప్రమాద బీమా వర్తించిందని అన్నారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ పప్పిరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి యూనిట్ ఇంచార్జ్ నెరుసుపల్లి సహదేవరెడ్డి కుమ్మరపల్లి గ్రామం టిడిపి నాయకులు ప్రదీప్ రెడ్డి నందలూరు రామంజిల్ రెడ్డి బండపల్లి భాస్కర్ రమణ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం మూడో విడత చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మద్దిపాటి.





**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 13 ద్వారక తిరుమల.**

గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలం జి.కొత్తపల్లి గ్రామంలో "అన్నదాత సుఖీభవ పీఎంకిసాన్మూడవవిడత 33,133 రైతు కుటుంబాలకు రూ.18.41 కోట్ల విలువైన చెక్కులను గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..

.రైతులతో మాట్లాడి, ప్రభుత్వం రైతుల సంక్షేమం , వ్యవసాయాభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. రైతులకు సమయానికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా వ్యవసాయ పనులు మరింత సులభంగా కొనసాగుతాయన్నారు.

అలాగే ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై రైతులకు అవగాహన కల్పించి, అందుబాటులో ఉన్న పథకాలన్నింటిని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించాను.


రైతుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం. ప్రతి రైతు కుటుంబం ఆర్థికంగా బలపడేలా నిరంతరం కృషి కొనసాగుతుంది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు రైతులు,గ్రామ పెద్దలు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు ఆశీర్వదించిన జనసేన పార్టీ ఇంచార్జ్: కొర్ర చందు నాయక్ &మాజీ సర్పంచ్ నరియా నాయక్

**జనసముద్రం న్యూస్ మర్చి 13.దేవరకొండ. జిల్లా నల్గొండ**

దేవరకొండ పట్టణం కొర్రతండ గ్రామపంచాయతీ చీమ కుంటతండలో నూతన వధూవరులకు జనసేన పార్టీ ఇంచార్జ్ కోర్ర చందు నాయక్ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ రాట్లావత్ నరియా నాయక్ జనసేన పార్టీ సర్పంచ్ అభ్యర్థి కోర్ర సింధు చందు నాయక్, మాజీ వార్డ్ సభ్యులు తదితరులు జనసేన పార్టీ వీర మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



# రేపటి నుంచి పదో తరగతి పరీక్షల సూచనల తెలియపరచిన కలెక్టర్ గారిమ అగర్వాల్




**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి మార్చ్ 13**

34 కేంద్రాల్లో ఏర్పాట్లు పరీక్ష రాసే విద్యార్థులు అరగంట ముందే చేరుకోవాలి హాజరుకానున్న విద్యార్థుల సంఖ్య 7,317 ఈ నెల 14వ తేదీ శనివారం నుంచి పదో తరగతి పరీక్షలు మొదలు కానున్నాయి జిల్లాలోని 34 పరీక్షా కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లు చేశారు విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు నిర్ణీత పరీక్ష సమయం తరువాత ఐదు నిమిషాలు వరకు విద్యార్థులను అనుమతిస్తారు

**34 కేంద్రాల్లో పరీక్షలు**

పదో తరగతి పరీక్షలకు మొత్తం 7317 మంది విద్యార్థులు హాజరుకానుండగా బాలురు 3511 బాలికలు 3806 మంది పరీక్షలు రాయనున్నారు పరీక్షా కేంద్రాల్లో డెస్క్ లు తాగునీరు టాయిలెట్స్ ట్యూబ్ లైట్స్ ఇతర సౌకర్యాలు కల్పించారు జిల్లాలో 34 కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు.

# తిమ్మాపూర్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు ఎల్కతుర్తి మండలం తహసిల్దార్ ప్రసాద్ రావుకు వినతిపత్రం

## ప్రాథమిక ఉన్నత పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణంపై గ్రామస్థుల అభ్యంతరం

**ఎల్కతుర్తి మార్చి13,(జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గ్రామ ప్రజలకు వార్డ్ సభ్యులకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ముప్పు మానస మహేందర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల కాంపౌండ్ వాల్ కు నిర్మాణం చేపడుతున్నారని గ్రామస్థులు ఆరోపించారు. ఈ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడితే పక్కనే ఉన్న ఇండ్లకు మరియు వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు ఉన్న రాకపోక మార్గం మూసుకుపోయి ప్రజలకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని వారు తెలిపారు.

ఈ సందర్భంగా తిమ్మాపూర్ గ్రామ ప్రజలు మరియు వార్డు సభ్యులు కలిసి శుక్రవారం ఎల్కతుర్తి తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ప్రసాద్ రావుకు వినతిపత్రం సమర్పించారు. కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేసి హద్దులు నిర్ణయించి గ్రామ ప్రజలు తమ ఇండ్లకు మరియు వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు సరైన మార్గాన్ని ఏర్పాటు చేయాలని కోరినట్లుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొలుగూరు రమేష్ బాబు,దామెర తరుణ్,చంద్రగిరి కుమారస్వామి, చంద్రగిరి ప్రశాంత్, గాజుల హరీష్, బండి రాజకుమార్, చిప్ప రామచందర్, గొల్ల రాకేష్, చంద్రగిరి అఖిల్, రాజయ్య, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

శనివారం,మార్చి,14,2026

# సడలమ్మ దేవతను దర్శించుకున్న కుంజ కుసుమాంజలి



**జనసముద్రం న్యూస్ రిపోర్టర్ మెంతినీ సురేష్.గంగారం మార్చి 14:**
గంగారం మండలం జంగాలపల్లి గ్రామంలో ధనసరి వంశీయుల ఇలవేల్పు శ్రీ శ్రీ సదలమ్మ దేవతను దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క కోడలు కుంజ కుసుమాంజలి సూర్య సదలమ్మ దేవతను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సదలమ్మ తలపతులు దానసరి సారయ్య రాంబాబు సమ్మయ్య వినోద్ దొర అలం శివకృష్ణ గంగారం కొత్తగూడా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వద్ద సారన్న జాడి వెంకటేశ్వర్లు జంగాలపల్లి సర్పంచ్ తార మాజీ జెడ్పిటిసి ఈసం రమా సురేష్ వైస్ ఎంపీపీ బావురుగొండ తాజా సర్పంచ్ ముడిగ వీరభద్ర పోతయ్య గంగారం సర్పంచ్ జజ్జిరి రాము కొత్తగూడెం మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్ గంగారం మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ ముడిగ విజయ్ కుమార్ అధికార ప్రతినిధి ఇరుపరాజేశ్వర్ బాలు అక్క పెల్లి సాంబయ్య మెంతిని సురేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# గురుకుల ఇంటర్ ప్రవేశాలకు టీజీఆర్జేసీ సెట్ నోటిఫికేషన్ విడుదల

**ఎల్కతుర్తి మార్చి13 (జనసముద్రంన్యూస్,)**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల జూనియర్ కాలేజీలలో202627విద్యాసంవత్సరానికి ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్‌లో ప్రవేశాల కోసం టీజీఆర్జేసీ సెట్2026 నోటిఫికేషన్ విడుదలైంది. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ గ్రూపుల్లో అడ్మిషన్ల కోసం ఈ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు.

మార్చి 16 నుంచి ఏప్రిల్ 15 వరకు అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించుకోవచ్చు. దరఖాస్తు రుసుము రూ.200గా నిర్ణయించారు. ప్రవేశ పరీక్షను మే 3న నిర్వహించనున్నారు.

అభ్యర్థులకు వచ్చిన ర్యాంకు, ప్రభుత్వ రిజర్వేషన్



నిబంధనల ఆధారంగా గురుకుల జూనియర్ కాలేజీలలో ప్రవేశాలు కల్పించనున్నారు. పూర్తి వివరాలకు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు లేదా 040-24734899 నంబర్‌ను సంప్రదించవచ్చు.

# అంజన్న ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయాలి

## -బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ



**చొప్పదండి(జనసముద్రంన్యూస్,మార్చి13):**
శనివారం రోజున కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రివర్యులు బండ సంజయ్ కుమార్ తలపెట్టిన కొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్ర విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు శనివారం ఉదయం ఏడు గంటలకు కరీంనగర్ లోని శ్రీశ్రీ మహాశక్తి ఆలయం నుండి పాదయాత్ర ద్వారా కొండగట్టుకు బయలుదేరుతాడు సాయంత్రం ఐదు గంటలకు కొండగట్టు అంజన్న స్వామికి మొక్కులు అప్పజెప్తాడు కావున ఆశీర్వాద యాత్రకు పార్టీ నాయకులు అభిమానులు ప్రజా ప్రతినిధులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అంజన్న ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయాలని తెలిపారు.

# శ్రీరామనవమి వాల్ పోస్టర్లు విడుదల చేసిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం.





**జనసముద్రం న్యూస్ ,మార్చి13రామావర్గుల బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**
ఈనెల 27 మరియు 28 తేదీలలో దివ్య క్షేత్రం భద్రాచలంలో జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం, పట్టాభిషేకం బ్రహ్మోత్సవాల వాల్పోస్టర్లు మరియు ఆహ్వాన పత్రికలు దేవాదాయ శాఖా మాత్యులు శ్రీమతి కొండా. సురేఖ, తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీ. మంత్రి ప్రగడ హనుమంతరావు గారి సమక్షంలో విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం దేవస్థానం ఈవో శ్రీ దామోదరావు, దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం

## - సర్పంచ్ జర్పుల లక్ష్మీ దేవేందర్

**జనసముద్రం న్యూస్ మార్చి 13: డిండి :-**
నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని ప్రతాప్ నగర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రతాప్ నగర్ గ్రామంలో గ్రామంలో పరిశుభ్రతను మెరుగుపరచడం మరియు దోమల ద్వారా వ్యాపించే




వ్యాధులను నివారించడమే లక్ష్యంగా ప్రతి శుక్రవారాన్ని డ్రైడేగా అమలు చేయడం జరుగుతుందని సర్పంచ్ జరుపుల లక్ష్మీ దేవేందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని ఇళ్ల వద్ద,వీధుల్లో మరియు బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టారు.గ్రామంలోని డ్రైనేజీలు శుభ్రపరచడం,చెత్త మరియు మురికిని తొలగించి కాలుష్యం లేని వాతావరణాన్ని ప్రజలకు కల్పించవచ్చని సర్పంచ్ జర్పుల లక్ష్మీ దేవేందర్ సూచించారు.గ్రామ ప్రజలు డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ వంటి వ్యాధుల బారిన పడకుండా ఉండే విధంగా ప్రజలకు తగిన సూచనలు చేశారు.ప్రతాప్ నగర్ గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని లక్ష్మీ దేవేందర్ అన్నారు.

# సంపూర్ణ గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్టు ప్రారంభోత్సవం

**జనసముద్రం న్యూస్ రిపోర్టర్ మెంతినీ సురేష్ గంగారం మార్చి 14.**
మహబూబాబాద్ జిల్లా గంగారం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు హెచ్డిఎఫ్సి బ్యాంక్ పరివర్తన సిఎస్ఆర్ ఆధ్వర్యంలో సంపూర్ణ గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్టు ప్రారంభోత్సవం కార్యక్రమం మార్చి 13న నిర్వహించబడింది ఈ ప్రాజెక్టును ఎస్ఎం సెహగల్ ఫౌండేషన్ సహకారంతో పనులు చేస్తున్నారు గ్రామంలోని మౌలిక వసతులను మెరుగుపరచడం కోసం గంగారం మండలం లోని అన్ని గ్రామాలలో పనిచేస్తున్నామని మాకు మీ సహాయ సహకారాలు అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నమ్మ కాయ రెడ్డి జోనల్ హెడ్ తెలంగాణ రాజేష్ అనల్లి క్లస్టర్ హెడ్ బి లక్ష్మణ్ బ్రాంచ్ మేనేజర్ డాక్టర్ నాగవాణి సి డబ్ల్యూ సి చైర్మన్ డాక్టర్ ప్రత్యూష ఎన్ నీలిమ సిడిపిఓ ఎం కృష్ణ ఇంచార్జ్ ఎంపీడీవో స్నేహ అసిస్టెంట్ హైడ్రో జియాలజిస్ట్ ఎమ్మార్వో బాలకిషన్ ఎంపీ సింగ్ సీనియర్ ప్రాజెక్ట లీడ్ రమాదేవి ఎంఈఓ డాక్టర్ శ్రవణ్ కుమార్ డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ పాల్గొన్నారు ముఖ్యఅతిథిగా ఆసియా మేడం హెచ్డిఎఫ్సి సి ఎస్ ఆర్ మేనేజర్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా చెట్లు నాటడం సోలార్ స్ట్రీట్ లైట్లు నీటి సమర్థవంతమైన సాగు విధానాలు రైతులకు శిక్షణలు స్మార్ట్ స్కూల్ ఏర్పాటు అంగన్వాడి కేంద్రాల పునరుద్ధరణ జీవనోపాధి అభివృద్ధి వంటి పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు సెహగల్ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.




# గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ముందస్తు చర్యలు తీసుకోవాలి

## మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి లేఖ రాసిన ఎంపీ అర్వింద్ ధర్మపురి

**జనసముద్రం న్యూస్ , (మార్చి 13)**
**జగిత్యాల నియోజకవర్గం**
రాబోయే గోదావరి పుష్కరాలు2027ను దృష్టిలో ఉంచుకుని నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని గోదావరి నది తీర ప్రాంతాల్లో ఉన్న ఘాట్‌ల వద్ద సమగ్ర ఏర్పాట్లు చేపట్టాలని ఎంపీ అర్వింద్ ధర్మపురి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు రాష్ట్ర రోడ్లు & భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఆయన లేఖ రాశారు.

నిజామాబాద్ మరియు జగిత్యాల జిల్లాల్లో గోదావరి తీరం వెంట ఉన్న ఘాట్‌లకు కోట్లాది భక్తులు వచ్చే అవకాశం ఉందని ఎంపీ తెలిపారు. ముఖ్యంగా కందకుర్తి, పోచంపాడ్, తడపాకల్, వాల్గొండ వంటి ప్రధాన ఘాట్‌ల వద్ద భారీగా భక్తుల రద్దీ ఉండనున్నందున ఈ ప్రాంతాల్లో ప్రత్యేకంగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఘాట్‌ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, ట్రాఫిక్ నిర్వహణ, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుధ్య సదుపాయాలు, పోలీస్ భద్రత, సీసీ కెమెరాలు, వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు, అగ్నిమాపక సేవలు, విద్యుత్ సరఫరా, హైమాస్ట్ లైట్లు, ¬జ ప్రత్యేక బస్సులు మరియు పార్కింగ్ ఏర్పాట్లు వంటి అంశాలపై ప్రభుత్వం ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు.

పుష్కరాల సమయంలో కోట్లాది భక్తులకు ఎలాంటి



ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేసి పనులను మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలని ఎంపీ అర్వింద్ ధర్మపురి రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు వేగవంతంగా పనులు పూర్తి చేయాలి

**- మార్చి 16 నుండి భక్తులకు అన్నప్రసాదం వితరణ ప్రారంభం**
**- టీటీడీ జేఈవో వి. వీరబ్రహ్మం**

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 13:**
ఒంటిమిట్టశ్రీకోదండరామస్వామివారి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని టీటీడీ జేఈవో వి. వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు.

శుక్రవారం ఆయన ఒంటిమిట్టలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి దర్శనానికి విచ్చేసే



భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మార్చి 16 నుండి నిత్య అన్నప్రసాదం వితరణ ప్రారంభించనున్నట్లు తెలిపారు. టీటీడీలోని అన్ని విభాగాలు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

అలాగే ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన నిత్య అన్నప్రసాద భవనాన్ని మార్చి 16న ప్రారంభించనున్నట్లు తెలిపారు.

అనంతరం ఆయన అధికారులతో కలిసి ఆలయ నాలుగు మాడ వీధులు, నిత్య అన్నప్రసాద భవనం, శ్రీ సీతారాముల కల్యాణ వేదికలను పరిశీలించి పలు సూచనలు చేశారు.

తదుపరి టీటీడీ మరియు జిల్లా అధికారులతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈకార్యక్రమంలోటీటీడీ సీఈ టి.వి.సత్యనారాయణ, ఎస్ఈ (ఎలక్ట్రికల్) వెంకటేశ్వర్లు, గార్డెన్ సూపరింటెండెంట్శ్రీనివాసులు,డిప్యూటీఈవోలు శివప్రసాద్, సెల్వం, డీఈ (ఎలక్ట్రికల్) రవి శంకర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# అన్నదాతల ఉన్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయం..!

**- వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి చంద్రబాబు చేయూత**
**- అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి**

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి , మార్చి 13;**
ఏపీ లో అన్నదాతల ఉన్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి పునరుద్ఘాటించారు. అన్నదాత సుఖీభవ మూడో విడత నగదు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని శిరిగిరిపాడు శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసినకార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదిక వద్ద ఏర్పాటు చేసిన వ్యవసాయ అనుబంధ స్టాల్స్ ను, ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటలను,చిరు ధాన్యాలను ఆయన పరిశీలించారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని 38 వేల 926 మంది రైతులకు రూ. 21 కోటి, 89 లక్షల, 32 వేలు విలువచేసే నగదు చెక్కులను అందించారు. తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ.. అనాదిగా మూస ధోరణిలో సాగుతున్న సాంప్రదాయ వ్యవసాయానికి స్వస్తి పలికి, ప్రకృతి వ్యవసాయానికి పెద్ద పీట వేయాలని రైతులకు సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతాంగానికి, వ్యవసాయానికి పెద్దపేట వేస్తూ.., అన్ని విధాలుగా వెన్నుదన్నుగా నిలుస్తుందని ఉద్ఘాటించారు. ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు మూడు విడతల్లో అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసి, రైతు ఖాతాలో రూ. 20 వేల నగదును ఖాతాల్లో జమ చేశారని వివరించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి వ్యవసాయాన్ని పండుగ వాతావరణం లో సాగు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు బడ్జెట్లో పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని గుర్తు చేశారు. వ్యవసాయంతో పాటు అనుబంధం రంగాల అభివృద్ధికి గతంలో ఎన్నడు లేని విధంగా కృషి చేస్తున్నారని చెప్పుకొచ్చారు.

**వరికపూడిశెల నిర్మించకుంటే మా కుటుంబమంతా రాజకీయ సన్యాసమే..!**

పల్నాడు ప్రజల జీవనాడి వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మించి, ప్రజలకు, రైతులకు అంకితం చేయకుంటే తమ కుటుంబమంతా రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఎమ్మెల్యే జూలకంటి తేల్చి చెప్పారు. 2029 నాటికి వరికిపూడిశెలను పూర్తి చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తాను పలుమార్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలువగా, మన కూటమి ప్రభుత్వంలో వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మించి, తీరుతామని ఖచ్చితమైన హామీ ఇవ్వడం







జరిగిందన్నారు. మరోవైపు గ్రామీణ తాగనీటి అవసరాల కోసం రూ.1200 కోట్లతో జల్జీవన్ మిషన్ ద్వారా కేటాయించి, ఇప్పటికే అన్ని గ్రామాల్లో పనులను ప్రారంభించామన్నారు. తాగు, సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతగానో శ్రమిస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి జగదీశ్వర్ రెడ్డి, ఎంపీపీ సంజీవరెడ్డి, ఎంపీడీఓ సాంబశివారావు, , ఎమ్మార్వో రాజశేఖర్ నాయక్, వెల్దుర్తి ఏవో బాలజీ గంగాధర్, దుర్గి ఏవో అమీర్ రెడ్డి, కారంపూడి ఏవో నరసింహారావు, మాచర్ల ఏవో పాపకుమారి, మాచర్ల ఏఎంసీ ఛైర్మన్ రాజబోయిన మధుసూదన్ యాదవ్, వైస్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, టిడిపి తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుర్రి శివారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కళ్ళం రామాంజిరెడ్డి, టిడిపి నాయకులు వజ్రం నాయక్, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య

## వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రభుత్వ విప్

**జనసముద్రంన్యూస్, మార్చి 13;**
యాదాద్రిభువనగిరిజిల్లా ఆలేరు నియోజకవర్గంలోని బొమ్మలరామారం మండలం చీకటిమామిడి గ్రామంలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య మరియు బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత ఈ రోజు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, భక్తులు భారీ సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బీర్ల అనిత స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో దర్శనం చేసుకున్నారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామివారి ఆశీస్సులు పొందారు. రాష్ట్ర ప్రజలు



సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామాల్లో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ప్రార్థించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ**

ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను,సాంప్రదాయాలనుమరింతబలపరుస్తాయని అన్నారు. భక్తి భావంతో నిర్వహించే దేవాలయ



ఉత్సవాలు ప్రజల్లో సత్సంకల్పాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

గ్రామ దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

# 24 వార్డులో సమస్యను వెంటనే పరిష్కరించాలని డి ఈ కి వినతి పత్రం.

## 24వవార్డ్ కౌన్సిలర్ చల్లగురుగుల కృష్ణవేణి రఘుబాబు

**జనసముద్రంన్యూస్, మార్చి 13;**
భువనగిరి మున్సిపాలిటీలోని 24 వ వార్డులో నెలకొన్న లో వోల్టేజ్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లగురుగుల రఘుబాబు ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ డీఈ వెంకటేశ్వర్లు వినతిపత్రం అందజేశారు ఓల్టేజ్ హెచ్చిత గుళ్ళు వల్ల విద్యుత్ ఉప పరికరాలు పాడవుతున్నాయని విద్యార్థులు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. దీనిపై స్పందించి డి ఈ సమస్య వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం వెంకటేష్ , సిద్ధంకి భరత్ కుమార్ ,భారీగా శంకర్, కొంపల్లి మహేష్, రాజు చందు, కాలేం ఆనంద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల ముంగిట సీఎం చంద్రబాబు: సూరంపల్లి నుంచి ‘అన్నదాత సుఖీభవ‘ 3వ విడత నిధుల విడుదల.

**సూరంపల్లి (గన్నవరం): జనసముద్రంన్యూస్,మార్చ్ 13**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారుశుక్రవారం కృష్ణాజిల్లా, గన్నవరం నియోజకవర్గంలోని సూరంపల్లిలో పర్యటించారు.


ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర రైతాంగానికి వరప్రదమైన ‘అన్నదాత సుఖీభవ‘ పథకం 3వ విడత నిధులను సూరంపల్లి నుంచే లాంఛనంగా విడుదల చేశారు.

ఈ కార్యక్రమానికి ముందు సీఎం చంద్రబాబు స్థానిక రైతుల వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి, వారు సాగు చేస్తున్న పంటలను స్వయంగా పరిశీలించారు. క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులను, వ్యవసాయంలో వారు అవలంబిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు.

**పొలాల్లో కలియతిరిగిన సీఎం:**

**రైతులతో ఆత్మీయ పలకరింపు:** టమోటా, వంకాయ పంటలను సాగు చేస్తున్న స్థానిక రైతు తోట వడ్డీకాసులుకుటుంబంతో ముఖ్యమంత్రి ఆత్మీయంగా ముచ్చటించారు. వారితో కలిసి నేరుగా టమోటా పొలంలోకి వెళ్లి పంటను పరిశీలించారు.

**పెట్టుబడి, దిగుబడిపై ఆరా:** డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిలో సాగు చేస్తూ, ప్రస్తుతం మొక్క దశలో ఉన్న వంగ తోటను సీఎం నిశితంగా పరిశీలించారు.



తాను రెండెకరాల్లో వంకాయ పంట సాగు చేస్తున్నట్లు రైతు వడ్డీకాసులు ముఖ్యమంత్రికి వివరించారు.

ఈసందర్భంగా పంటకు అవుతున్న పెట్టుబడి, ఆశించిన దిగుబడి తదితర వివరాలను రైతు దంపతులను అడిగి తెలుసుకున్నారు.

ఆధునిక వ్యవసాయంపై యువ రైతుతో చర్చ:

అనంతరం తుళిమిల్లి లక్ష్మణరావు అనే యువ రైతును సీఎం చంద్రబాబు కలిశారు.

వ్యవసాయంలో వినూత్న మార్పులు, ఆధునిక సాంకేతికత వినియోగంపై ఆయనతో చర్చించారు.

ముఖ్యంగా వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం వల్ల రైతులకు కలుగుతున్న ప్రయోజనాల గురించి అడిగి తెలుసుకున్నారు.

సంప్రదాయపద్ధతిలోమందులు పిచికారీ చేయడానికి,





డ్రోన్ల ద్వారా స్ప్రే చేయడానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని, సమయం మరియు శ్రమ ఎంతమేర ఆదా అవుతుందనే విషయాలపై యువ రైతును అడిగి ఆరా తీశారు.

సీఎం నేరుగా తమ పొలాల వద్దకు వచ్చి తమ కష్టసుఖాలు అడిగి తెలుసుకోవడంతో స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశానికి హాజరై ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ బర్రె పూజిత - జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్...

**జనసముద్రంన్యూస్, మార్చి 13;**

ఎన్నో ఏళ్లుగా సొంతింటి నిర్మాణం కోసం కలలు గన్న కుటుంబాలు నేడు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలతో వారి సొంతింటి కలలను నెరవేర్చుకుంటున్నారని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ,23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత – జహంగీర్ అన్నారు. భువనగిరి మున్సిపల్ పట్టణంలోని 23వ వార్డులో ........ నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి శుక్రవారం బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్, 23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత – జహంగీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నూతన గృహ నిర్మాణం చేసుకున్న కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి నూతన వస్త్రాలు ఇచ్చి అభినందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలంలో ఇల్లు లేని నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు అనుభవించారని ప్రజా ప్రభుత్వం పాలన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయల ఖర్చుతో



ఉచితంగా సొంతింటి కల సహకారం చేస్తుందని అందులో భాగంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సహకారంతో భువనగిరి మున్సిపల్ పట్టణంలోని అత్యంత అధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి లబ్దిదారులకు ఉచితంగా ఐదు లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణం చేసుకుని నేడు గృహ ప్రవేశానికి వెళ్లడం చాల సంతోషంగా ఉందని అన్నారు. రానున్న రోజుల్లో లబ్దిదారులకు అందరికీ అధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సానుకూలంగా



ఉన్నారని లబ్దిదారులకు ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ పొదిల రాజశేఖర్ , పొట్ట శ్రీనివాస్ ఇందిరమ్మ ఇండ్ల వార్డ్ ఇంచార్జ్ , ఇందిరమ్మ లబ్ధిదారులు కందుకూరి రమాదేవి –గోపాలకృష్ణ, నాయిని మాధవి–రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు రవివర్ధన్,సామల కృష్ణ మూర్తి, కడారి అనిల్, గోపే బాబు, భూషపాక మల్లేష్, గాయపాక వెంకటేష్, కసర బోయిన , బర్రె క్రాంతి, పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# తాజ్ పూర్ గ్రామంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలకు సంబందించిన మెటీరియల్ మరియు రవాణా సౌకర్య ఖర్చులు అందజేసిన సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్

**జనసముద్రంన్యూస్, మార్చి 13;**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలకు సంబందించిన మెటీరియల్ మరియు రవాణా సౌకర్య ఖర్చులు వారి సొంత నిధులతో అందజేసిన సర్పంచ్ ర్యకాల సంతోష శ్రీనివాస్. ఈ సందర్భంగా డాక్టర్ ర్యకాల శ్రీనివాస్ మాట్లాడుతూ ముందుగా విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలిపారు. విద్యార్థులంతా ఒత్తిడికి గురికాకుండా, ఆందోళన చెందకుండా పరీక్షలు రాయాలన్నారు. మొదటి ర్యాంక్ లక్ష్యంగా పెట్టుకొని పరీక్షలకు సన్నద్ధమవ్వాలన్నారు. ఫలితాల్లో ఉతీర్ణత సాధించి తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువులకు మరియు గ్రామానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. గ్రామంలోని విద్యార్థులకు పరీక్ష సమయంలో ఇలా వారికి అవసరమయ్యే



స్టేషనరీ వస్తువులు అందించడం వారికి ప్రోత్సాహకరంగా ఉంటుందన్నారు.

గత 5 సంవత్సరాల నుండి 10వ తరగతి చదివే విద్యార్థులకు వారి సొంత ఖర్చుతో వారికి కావలసిన సహాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థులకు బహుమతి అందిస్తానన్నారు.

ఈ సహకారమే కాకుండా గ్రామంలో ఉన్న



విద్యార్థులకు చదువుకు సంబంధించి ఎటువంటి సహాయం చేయడానికైనా నేను సిద్ధం అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, ఎస్కే గాలిబి యాకుబ్, బొమ్మరపు రామకృష్ణ, బొమ్మారపు లక్ష్మీ బాలరాజు, బిట్కూరు మహేష్, వరిగంటి మానస నాగరాజు, ఎస్కేహైమద్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మతసామరస్యం,ఆత్మీయతకు ప్రతిక ఇఫ్తార్ విందు: గుడివాడ నియోజకవర్గ రాధారంగా మిత్రమండలి అధ్యక్షులు వడ్డే గిరి

**- గుడివాడ టౌన్ పరిధిలోని ఆటోనగర్లో 5వ రోడ్డులో ఉన్న మసీదలో జరిగిన రంజాన్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న గుడివాడ నియోజకవర్గ రాధా రంగా మిత్రమండలి సభ్యులు...**

**- ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన గుడివాడ నియోజకవర్గ రాధా రంగా మిత్రమండలి సభ్యులు ...**

**జనసముద్రంన్యూస్, మార్చి 13**

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని గుడివాడ నియోజకవర్గ రాధా రంగా మిత్రమండలి సభ్యులు అన్నారు.

ఈ సందర్భంగా రాధా రంగా మిత్రమండలి సభ్యులు



మాట్లాడుతూ ...పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలను ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారన్నారు. పవిత్రమైన రంజాన్ మాస ప్రార్థనల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని రాధా రంగా మిత్రమండలి సభ్యులు కోరారు. రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతికగా నిలుస్తుందన్నారు. ఇఫ్తార్ విందులతో సోదర భావం పెంపొంది,ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఉండాలని రాధా రంగా మిత్రమండలి సభ్యులు ఆకాంక్షించారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గుడివాడ నియోజకవర్గ రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు వడ్డే గిరి, కూరాకుల నాగేశ్వరావు (బాబీ), వంగురు ఆంజనేయులు, బాషా, వేగే వెంకట తరుణ్, కావేటి కనకదుర్గ ప్రసాద్, సాయని నాని తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ గా మారి బాలికలకు PHV టీకాలను అందించిన MLA డా. కామినేని శ్రీనివాస్ .





**జనసముద్రంన్యూస్, మార్చి 13;**

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ కైకలూరు మండలం సీతనపల్లి గ్రామములో PHC నందు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణకు ముందస్తు చర్యలలో భాగంగా 14 సంవత్సరాలు నిండిన ఆడ బిడ్డలకు డాక్టర్ల పర్యవేక్షణలో HPV టీకాలను అందించారు.

ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు ఆడ బిడ్డలు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ భారిన పడకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలకు శ్రీకారం చుట్టిందని అన్నారు.

ప్రతి PHC పరిధిలోని గ్రామాలలో ఉన్నటువంటి 14 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడ బిడ్డకు ఈ టీకా వేసేలా PHC లోని డాక్టర్లు మరియు సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరం మేరకు పాఠశాలలకు వెళ్లి టీకాలు వేయాలని అన్నారు.

అనంతరంగ్రామస్థులుPHCప్రధాన మార్గం అస్తవ్యస్థంగా మారిందని తెలుపగా తక్షణమే యుద్ధ ప్రాతిపధికన సీసీ రోడ్డునిర్మించాలనిసంబంధితఅధికారులనుఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలివిఠల్‌రావు, NDA నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న రకాల వరి సాగు రైతులకు రైతులకు ఎంతో మేలు . కెవికె కోఆర్డినేటర్ భరత్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,(జనసముద్రంన్యూస్,), మార్చి 13:**

ఆత్మ కార్యక్రమంలో భాగంగా రైతులకు సుజాతనగర్ రైతు వేదికలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కెవికె కోఆర్డినేటర్ భరత్ మాట్లాడుతూ సమగ్ర వ్యవసాయంతో సన్న రకాల వరి పంట అధిక దిగుబడిని ఇచ్చి రైతులకు ఎంతో మేలు చేస్తుందని అవగాహన కల్పించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారిణి నర్మద మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన కల్పించారు.



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఏఓ నర్మద

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అనిత , శ్రావణి , మండల వ్యవసాయ అధికారిణి జి. నర్మద , ఏఈఓ లు శరత్, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ప్రశాంత్, రైతులు మడిపల్లి శ్రీనివాస్ , రమణారెడ్డి , పుల్లయ్య , మౌలా , చైతన్య రెడ్డి , పైడ ప్రసాద్ , గౌతం , తదితరులు పాల్గొనారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో అందరూ భాగస్వాములు కావాలి. మెప్మా ఎపిఎం బి.యశోద





కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 22 డివిజన్లో 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో పాల్గొన్న కార్పొరేటర్ లింగం పుష్పావతి, మెప్మా సిబ్బంది.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (జనసముద్రంన్యూస్,), మార్చి 13:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో అందరూ భాగస్వాములు కావాలని మెప్మా ఏపీఎం బి.యశోద అన్నారు. శుక్రవారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుజాతనగర్ 22వ డివిజన్ కార్పొరేటర్ లింగం పుష్పావతి ఆధ్వర్యంలో 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా డివిజన్ పరిధిలోని కేశవాపురం పరిధిలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కాపురంలోని ని ఫ్రైడే డ్రైడే లో భాగంగా నీటి నిల్వలను గుర్తించి, క్లీనింగ్ పనులు కూడా చేపట్టడం జరిగింది. కాలనీలు పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజల సహకారం కూడా అవసరమని, ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా మున్సిపల్ చెత్త సేకరణ బండికి , తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి మాత్రమే ఇవ్వాలని కార్పొరేటర్ లింగం పుష్పావతి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సుజాతనగర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో పారిశుద్ధ్య కార్యక్రమాలు, చెత్త తరలింపు పనులు నిరంతరం కొనసాగిస్తూ, పరిశుభ్రమైన డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ తెలిపారు.

అనంతరం 22వ డివిజన్ కార్పొరేటర్ గా ఎన్నికైన లింగం పుష్పావతిని మెప్మా ఏపిఎం, స్వయం శక్తి గ్రామ సమైక్య సభ్యులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు యార్లగడ్డ మాధవి, సౌజన్య, ఓబీ సభ్యులు , స్వయం సహాయక సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# టేక్మాల్ మండలంలో అక్రమ కలప రవాణా


**- పలుమార్లు వార్తలు వచ్చిన కానీ పట్టించుకోవట్లేదు**


**- మామూళ్ల మత్తులో ఫారెస్ట్ అధికారులు**

**జనసముద్రంన్యూస్, మార్చి 13 టేక్మాల్**

మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని బర్దిపూర్ బొడ్మెట్పల్లి గ్రామ శివారులో అక్రమ కలప రవాణా వ్యాపారం జోరుగా సాగుతుంది. మండలంలోని బర్దిపూర్ బొడ్మాట్ పల్లి గ్రామాలలో కలప రవాణా పెద్ద ఎత్తున జోరుగా సాగుతుంది.

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మొక్కలు నాటాలని చెప్తుంటే మరోపక్క ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల పెద్ద పెద్ద వృక్షాలు నేలమట్టం చేస్తూ అక్రమ కలప రవాణా చేస్తున్నారు ఫారెస్ట్ మరియు రెవెన్యూ అధికారుల అండదండలతో అక్రమ కలప రవాణా జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వాల్టా చట్టం ప్రకారం ఒక చెట్టు నరకాలంటే 10 మొక్కలు నాటాలని చట్టం చెబుతున్నప్పటికీ అధికారుల కుమ్మక్కుతో పెద్దపెద్ద వృక్షాలు నేలమట్టం చేస్తూ అక్రమ కల్ప రవాణ చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కేవలం నాలుగు చెట్లకు మాత్రమే ఆన్లైన్లో చలానా కడుతూ దాదాపుగా





25 నుండి 30 చెట్లు నరుకుతూ డీసీఎంలలో దర్జాగా లోడ్ చేసుకొని వెళుతున్నారు. ఇదేమిటి అని వ్యాపారులను స్థానికులు ప్రశ్నించగా ఫారెస్ట్ అధికారుల మామూలు ఇచ్చి నడిపిస్తున్నామని బదిలిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి చెట్లు నరుకుతున్న వ్యాపారులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆరోపిస్తున్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram